




epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com








సంపుటి : 17 సంచిక : 317 | 28-12-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?



- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం

2లో

రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో

## అభియాన్' నిరసనలు



- ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని అభివర్ణించిన రాహుల్ గాంధీ
- ఉపాధి హామీ పేదల పని హక్కు అని ఉద్ఘాటన
- కేంద్రం ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వ్యాఖ్య

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

**ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.**

ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ కేవలం పథకం కాదని, పేదల పని హక్కు అని ఆయన పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంతగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందని విమర్శించారు. నరేంద్ర మోదీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నాయకులకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పథకమని, దీనిని ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ఇప్పుడు గ్రామీణ పేదలకు కూడా ఉపాధి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఏళ్ళుగా పేదలకు ఆర్థిక భరోసాను ఇచ్చిన, అన్నం పెట్టిన ఈ పథకాన్ని రద్దు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.



## మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్

వార్త 2లో

### పశుసంవర్ధక రంగ

## అభివృద్ధికి పెద్దపీట

**నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి**

జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పాడి రైతులకు అండగా నిలిచిందన్నారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ.4,43,70,974 ఖర్చు చేస్తుంద న్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి, గొర్రెల పెంపకం చేపట్టాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు.



### దళితుల భూమిని

## దౌర్జన్యంగా లాక్కుంటారా


2

**దుందిబి నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

## మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

- తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన నటుడు
- కావాలనే కొందరు దుష్ప్రచారంపై ఆగ్రహం



2



2

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖలు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ-11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప-2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది.



### ఇష్టానుసారంగా జిహెచ్ఎంసి

## డిలిమిటేషన్

**రాజకీయ పార్టీల అభిప్రాయాలకు విలువలేదా ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని శ్రీనివాసయాదవ్**

జిహెచ్ఎంసిలో డీ లిమిటేషన్ పేరుతో ప్రభుత్వం, అధికారులు ఇష్టానుసారంగా డివిజన్లు ఏర్పాటు చేశారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 2లో

### పంచాయితీ ఎన్నికలు

## క్వార్టర్ మాత్రమే

- సెమీ ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్
- పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు
- రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట
- ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా
- మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి

వివరాలు 2లో..



రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సి పల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు.

## మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

### పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుంచి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

### ఏడాది తరవాత పోలీసుల ఛార్జ్‌షీటు

### 23మందిపై అభియోగాలు..ఎ11గా నటుడు అల్లు అర్జున్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఏడాది తరవాత ఛార్జిషీట్ దాఖలు చేసి, మొత్తం 23 మందిపై అభియోగాలు మోపారు. ఛార్జిషీట్‌లో ఏ–11గా సినీ నటుడు అల్లు అర్జున్ పేరు చేర్చారు. 2024 డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల సమయంలో పుష్ప–2 బెనిఫిట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్దకు వచ్చిన చిత్ర కథానాయకుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయడంతో రేవతి(35) అనే మహిళతోపాటు ఆమె కుమారుడు శ్రీతేజ(9) కింద పడిపోయి జనం కాళ్ల మధ్య నలిగిపోయారు. ఇద్దరూ తీవ్ర గాయాలతో స్పృహ తప్పారు. వెంటనే పోలీసులు వారిని పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తల్లి మృతిచెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్‌కు తరలించారు. పుష్ప–2 సినిమా చూసేందుకు మొత్తం నలుగురు కుటుంబ సభ్యులు రాగా... తల్లి కుమారుడు తొక్కిసలాటలో చిక్కుకున్నారు. వారిలో తల్లి మృత్యువాతపడటం విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో మరికొందరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా

### దుందిభీ నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



నాగర్ కర్నూల్ , అక్షరకలం ప్రతినిధి

:మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిభీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.



# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

### అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి

### మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి

### రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెద్దల్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెద్దల్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

## మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ

### తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన నటుడు

### కావాలనే కొందరు దుష్ప్రచారంపై ఆగ్రహం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నటుడు శివాజీ బుద్ధభవన్‌లో మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. హీరోయిన్స్‌ను ఉద్దేశించి శివాజీ చేసిన అభ్యంతర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ వివరణ ఇవ్వాలని శివాజీకి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో విచారణకు హాజరైన శివాజీ.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. శివాజీ స్టేట్‌మెంట్‌ను మహిళా కమిషన్ రికార్డ్ చేసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా శివాజీ క్షమాపణలు చెప్పారు. అనుకోకుండా మాటలు దొర్లాయని మహిళా కమిషన్ ముందు శివాజీ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని నటుడు చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల దండోరా చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరోయిన్‌ల వస్త్రధారణను ఉద్దేశించి నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దానిపై సోషల్ మీడియాలో స్పందించిన శివాజీ.. తాను అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నాను.. క్షమించాలని కోరారు. అయినప్పటికీ మహిళా కమిషన్ మాత్రం.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందే అంటూ నటుడికి నోటీసులు ఇచ్చింది. దీంతో శివాజీ వ్యక్తిగతంగా విచారణకు హాజరై.. మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చారు. అయితే తనకు బాగా కావాల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదని నటుడు శివాజీ అన్నారు. నేను ఏం తప్పు చేశానని నా మీద ఇంత కోపం. ఎవరు ఎలాంటి దుస్తులు వేసుకుంటే నాకేంటి? ఇంతకు ముందు ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయలేదా? వారి మీద ఇలానే మాట్లాడారా? నేను ఎవరినీ నొప్పించాలని మాట్లాడలేదు. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో మాట్లాడేటప్పుడు తప్పులు దొర్లాయి. నాతో కెరీర్ మొదలు పెట్టిన వారికి నాపై కోపం ఉంది. నా వ్యాఖ్యల తర్వాత నన్ను ఇబ్బంది పెట్టాలని కొందరు జూమ్ మీటింగ్ పెట్టుకుని చర్చించారు. నాకు బాగా కావాల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదు. సలహాలు ఇవ్వటం మానుకోవాలని నాకు అర్థమైందని శివాజీ అన్నారు.

## ఇష్టానుసారంగా జిహెచ్ఎంసి డిలిమిటేషన్

### రాజకీయ పార్టీల అభిప్రాయాలకు విలువలేదా

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని శ్రీనివాసయాదవ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జిహెచ్ఎంసిలో డీ లిమిటేషన్ పేరుతో ప్రభుత్వం, అధికారులు ఇష్టానుసారంగా డివిజన్లు ఏర్పాటు చేశారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా, కౌన్సిల్ సమావేశాల్లో అభ్యంతరాలు తెలిపినా పట్టించుకోలేదని విమర్శించారు. హడావుడిగా డివిజన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటతీరు మార్చుకోవాలని, స్థాయికి తగినట్లు హుందాగా వ్యవహరించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. శనివారం సికింద్రాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో 19 మంది



లబ్ధిదారులకు షాదీముబారక్ (15), కళ్యాణ లక్ష్మి (4) ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు ఎప్పుడు నిర్మిస్తారని పేదలు అడుగుతున్నారని వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు టి.మహేశ్వరి, దీపికా, తహసీల్దార్ పాండు నాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే

### సెమీ ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్

### పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు

### రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది

### మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట

### ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా

### మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి

మహబూబాబాద్,

రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముమ్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేడు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు.



ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా–ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. ఇకపోతే ఇటీవల కేసీఆర్ ప్రెస్‌మీట్ పెట్టంగనే రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడటంపై మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నువ్వు ఒక్క భాషల తిడితే.. నేను మూడు భాషలల్ల తిడుత అని హెచ్చరించారు. ÷ళిసీఆర్ ప్రెస్ మీట్‌ల కనబడంగనే కొంతమందికి అజీర్తి అయితున్నది. ఇష్టమొచ్చినట్లు మొరుగుతున్నరు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిని, రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన నాయకుడిని పట్టుకుని ఎట్లబడితె అట్ల అంటున్నరు. ఓసారి కాలు విరిగింది అని సంతోషపడ్డరు. ఓసారేమో ఆయన సచ్చిపోవాలె అని శాపనార్థాలు పెట్టిండ్రు. ఇది మంచి పద్ధతేనా..? మాకు రావా మాటలు..? మాకు రావా బూతులు..?' అని కేటీఆర్ మండిపడ్డారు.

# నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

### వీసా దరఖాస్తుదారులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,**

మిడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ పక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక పక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే

### పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు

### కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ**

కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్‌ను తక్కువ అంచనా వేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు . ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభవాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నందున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించిందన్నారు. ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాదన్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సాయంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు. పాక్‌తో రక్షణ ఒప్పందానికి బంగ్లా చేస్తున్న చర్చల గురించి ప్రస్తావిస్తూ.. భారత్ మాకు శత్రువు అనే అభిప్రాయాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పొరుగు దేశాల్లో పెరుగుతున్న భారత వ్యతిరేకతపై ఆయన మాట్లాడుతూ.. బంగ్లాలో స్థిరమైన, శాంతియుత వాతావరణం మనకు చాలా కీలకమన్నారు. ఈశాన్య రాష్ట్రాలను భారత్ నుంచి విడదీస్తామంటూ వస్తోన్న హెచ్చరికలపై ఆందోళన వ్యక్తం చేశారు.

# విశాఖలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం

### 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహణ

**విశాఖపట్టణం,**

విశాఖ మహా నగరంలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వర రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు 17 వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరుసగా ఈ ఏడాది కూడా స్మార్ట్ సిటీ విశాఖలో గిరిజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. యూత్ హాస్టల్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి 200 మంది గిరిజన యువతీ యువకులు సమ్మేళనంలో పాల్గొంటారని అన్నారు. స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయడం, గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఇక్కడ వారికి చాటి చెప్పడమే ఈ సమ్మేళనం లక్ష్యమన్నారు. ఈ పర్యటనలో ఆదివాసీ యువతీ యువకులు ప్రభుత్వ పారిశ్రామిక ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారని చెప్పారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి కూడా తెలియజేయనున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో నాలుగు రాష్ట్రాల గిరిజన యువతీ యువకులు ఆయా ప్రాంతాల కళారూపాలను ప్రదర్శిస్తారని అన్నారు. దేశ పురోగతిలో గిరిజనులను భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ సమ్మేళనం ఎంతగానో దోహద పడుతుందని డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో నేరయోభారత్ రిసోర్స్ పర్సన్ ఎన్ నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠ ఏర్పాట్లు పూర్తి

### టోకెన్ ఉన్నవారికి మాత్రమే దర్శనాలు

**తిరుపతి**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేపట్టారు. టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అంటూ టిటిడి ప్రకటన చేసింది. శ్రీవాణజ టిక్కెట్లను రద్దు చేశారు. జనవరి రెండు వరకు అంటే 30 నుంచి 2 వరకు కేవలం టోకెన్ దర్శనాలు మాత్రమే ఉంటాయి. ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న తెలిసిందే. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ...ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# భారత్‌లో మేథకు కొదవ లేదు

### మన పురాణ పురుషులు గొప్పలు తెలుసుకోవాలి

### బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే అర్జునుడు యోధుడు

### ఇవన్నీ మన పిల్లలకు తెలియ చేయాలి

### భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది

### తిరుపతి విజ్ఞాన్ సమ్మేళన్‌లో సిఎం చంద్రబాబు



**తిరుపతి,**

భారత్‌లో మేథకు కొదవ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. హాలీవుడ్‌లో హీరోల కంటే మన పురాణాల్లోని పురుషులు గొప్ప వారని మన పిల్లలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడని వారికి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కి చెప్పారు. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మహాభారతంలో అర్జునుడు మహాయోధుడని వారికి చెప్పాలన్నారు. కృష్ణుడు, మహాశివుడి మహత్యాల గురించి పిల్లలకు వివరించాలని తెలిపారు చంద్రబాబు. శ్రీరాముడిని మించిన మర్యాద పురుషోత్తముడు లేదని వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అవతార్ సినిమా కంటే మన మహాభారతం గొప్పదని మన పిల్లలకు చెప్పాల్సి ఉందని సూచించారు. కంసుడు లాంటి రాక్షసుల గురించి కూడా వారికి తెలియాల్సి ఉందన్నారు. అప్పుడే మన పిల్లలు మంచికి, చెడుకి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోగలరని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైథాలజీ గురించి అందరూ మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ పోషించిన పాత్రలో మళ్లీ విలువల గురించి సమాజానికి తెలియజేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. మానసిక ఒత్తిడిని అధిగమించడంలో యోగాది కీలకపాత్ర అని చెప్పారు. యోగా ద్వారా భారతదేశం యూనివర్సల్ హెల్త్‌ను అందించిందన్నారు. జీరోను భారతీయులే కనిపెట్టారని గుర్తు చేశారు. చెస్ ఆట సైతం మనదేనని వివరించారు. భారతీయ కుటుంబ జీవితం మన దేశంలో మాత్రమే ఉందన్నారు. ఇది భద్రతతో పాటు జీవితాల్లో వెలుగునిస్తోందని పేర్కొన్నారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. సౌర, పవన విద్యుత్తుపై అధికంగా దృష్టి పెడుతున్నామని వివరించారు. ఆరు నెలల్లో క్వాంటమ్ కంప్యూటర్ అమరావతి నుంచి ఆపరేట్ చేయబోతున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేయడానికీ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఏపీకి ఇప్పటికే గూగుల్ వచ్చిందని.. మైక్రోసాఫ్ట్ కూడా రావాలని చూస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇలా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని వివరించారు. ఇది దేశ అభ్యున్నతికి కూడా కారణమవుతోందన్నారు. టెక్నాలజీలో మనం ప్రపంచంలో ఎవరికి తక్కువ కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్ లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని సీఎం పేర్కొన్నారు.

# నిజామాబాద్‌లో రెచ్చిపోయిన దోపిడీ దొంగలు

### ఎటిఎంలను కట్ చేసి భారీగా నగదు దోపిడీ.. రంగంలోకి దిగిన పోలీసులు..దర్యాప్తు ముమ్మరం



**నిజామాబాద్,**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు.శనివారం తెల్లవారు జామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు. నగరంలోని ఆర్యనగర్, సాయినగర్ ఏటీఎంలలో భారీ చోరీ జరిగింది . ఏటీఎంలను గ్యాస్ కట్టర్‌తో తెరిచి దుండగులు నగదు లూటీ చేశారు. సాయినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో సుమారు రూ.9 లక్షలు చోరీ చేశారు. ఆర్యనగర్‌లోని డీసీబీ ఏటీఎంలో దాదాపు రూ.30 లక్షలు ఎత్తుకెళ్లారు. గ్యాస్ కట్టర్ వాడినప్పుడు మరికొంత నగదు మంటల్లో కాలిపోయింది. ఐదుగురు సభ్యుల ముఠా దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజీల ఆధారంగా కేసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర పరిశీలించారు. నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

# పేరుకే మిషన్ భగీరథ.. ఇంటికీ రాని నీళ్లు.!?

### పైపులు వేసి వదిలేశారు.. కనెక్షన్లు ఇవ్వకుండా కాలయాపన

### తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులు

### పట్టించుకోని అధికారులు

**అక్షరకలం చండూరు**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ భగీరథ' పథకం లక్ష్యం క్షేత్రస్థాయిలో నీరుగారిపోతోంది. ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు అందిస్తామన్న ప్రభుత్వ హామీ, చండూరు మునిపాలిటీ నందు 9 వార్డులో మాత్రం అమలు కావడం లేదు. పైపులైన్లు వేసి నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.?

**అలంకారానికే పైపులు...**

చండూరు మున్సిపాలిటీలో ప్రధాన రహదారుల వెంబడి మిషన్ భగీరథ పైపులైన్లు వేసి చాలా కాలం అయ్యింది. కానీ, అంతర్గత వీధుల్లోని ఇళ్లకు మాత్రం కనెక్షన్లు ఇవ్వడంలో కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్ని చోట్ల నల్లాలు బిగించినప్పటికీ, వాటి నుంచి చుక్క నీరు కూడా రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?




**నీటి కోసం పాట్లు...**

మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో, తాగునీటి కోసం వేరే వార్డు లో ఉన్న కృష్ణా వాటర్ ట్యాంక్ ల దగ్గరికి వెళ్ళవలసి వస్తుందని మహిళలు వాపోతున్నారు. మరికొందరు డబ్బులు ఖర్చు పెట్టి ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుండి క్యాన్ నీళ్లను కొనుగోలు చేస్తున్నారు. పైపులు వేశారు కానీ నీళ్లు రావు. మా సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు. అని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?

**అధికారుల నిర్లక్ష్యం...**

ఈ సమస్యపై సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, "త్వరలో ఇస్తాం" అని చెప్పడం తప్ప, పనులు పూర్తి చేయడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే మిషన్ భగీరథ కనెక్షన్లు పూర్తి చేసి, ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని 9 వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఆరావళికి విజయోస్తు !

**ఆరావళిపై సాగుతున్న అరాచకంపై ప్రజలు మేల్కొని ఉద్యమబాట పట్టడంతో కథ అడ్డం తిరిగింది. అంటే ప్రజా ఉద్యమాలకు బలం ఉందని తేలింది. ప్రజా ఉద్యమాలను న్యాయస్థానాలు సైతం అంగీకరిస్తున్నాయి. అందువల్ల సమస్యలపై ముఖ్యంగా పర్యావరణ సమస్యలపై పోరాటం చేయాల్సిందేనని ఆరావాళి మనకు హెచ్చరించింది. ఇది ఆరంభంగా తీసుకోవాలి. దేశంలో ఎక్కడిక్కడ ప్రజలు దేశ పర్యావరణ విధ్వంసంపై ఉద్యమించాలి. నదుల అనుసంధనం ద్వారా నీటి వృధాను అరికట్టేందుకు నడుం బిగించాలి. క్యాన్సర్ కారక పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. అన్నింటికి మించి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం అవసరం. ఇదంతా ఎందుకు చర్చించుకోవాలంటే ఆరావళిని కార్పోరేట్లకు ధారాదత్తం చేయాలన్న ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సుప్రీం ఆదేశాలతో అక్కడ తవ్వకాలకు స్వస్తి పలికింది. సహజసిద్దంగా, భారత్‌కు రక్షణ గోడలా ఉన్న ఆరావళి పర్వతాల్లో తవ్వకాలకు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ అనుకూల మీడియా సైతం వ్యతిరేకించడం విశేషం.**

ప్రజాందోళనలు అంతకంతకూ మృగ్యమైపోతున్న ప్రస్తుత కాలంలో ఉదయ్‌పూర్ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం రాజుకోవడం, పర్యావరణవేత్తలు, సామాన్య ప్రజలు అనే తేడా లేకుండా తమను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆరావళిని కాపాడేందుకు నడుం బిగించారు. కార్పొరేట్ లాభాలు తాత్కాలికమైనవి. పర్యావరణ నష్టాలు శాశ్వతమైనవని గుర్తించారు. అందుకే ఆరావళి జోలికి రాకుండా ఉద్యమించారు. ఢిల్లీ కాలుష్యంలో ఊపిరిసలుపక అవస్థలు పడుతున్న కేంద్ర పెద్దలు అరావళిని తమ తాబేదార్లకు తెగనమ్మే దిశగా అడుగులు వేయడం విస్మయం కలిగించక




మానదు. ఎందుకంటే ఇప్పటికీ ఢిల్లీ కాలుష్య నివారణపై కదలిక కానరావడం లేదు. కాలుష్యం మూలాలను కనిపెట్టడం లేదు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తున్నా, ప్రజలు ఆందోళన చెందుతున్నా కార్యాచరణ శూన్యం ఈ దశలో ఆరావళిపై జరిగిన పోరాటం గుర్తుకు తెచ్చుకోవాల్సిందే. ఆలస్యంగానైనా లెంపలు వేసుకుని అరావళి రక్షణపై, ముఖ్యంగా గనుల తవ్వకంపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఉత్తర్వులు జారీచేయడం ప్రజాభీష్టానికి లభించిన ఘనవిజయంగా చూడాలి. ప్రజల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని నిరూపితం అయ్యింది. ర్యావరణ పరిరక్షణకూ అప్రమత్తతే రక్షణ కవచమని ఇప్పుడు ఆరావళి సాక్షిగా తేలిపోయింది. ఆరావళి పర్వతాలకు ప్రస్తుతానికైతే ముప్పు తప్పింది. కార్పొరేట్ గద్దలకు ప్రకృతి సంపదను దోచిపెట్టాలన్న దురాలోచన వెనుకపట్టు పట్టింది. ఎత్తు పేరుతో పర్యావరణాన్ని చిత్తు చేయాలన్న ఎత్తుగడ ప్రజాగ్రహం ముందు వీగిపోయింది. ఎడతెగని రైతుల పోరాటం ఫలితంగా కార్పొరేట్లకు సాగును కట్టుబానిసను చేయాలన్న పన్నాగం విఫలమై నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నట్టే, దేశవ్యాప్తంగా రగులుతున్న ఆరావళి నిరసనలకు తలొగ్గి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఎక్కడో పర్వతాలు, అడవులు.. ఎవరు తవ్వుకుంటే మనకేమి అనుకునే రోజులు కావివి. భూమి మీద ఉండే ప్రతి పుట్టా, చెరువూ దేనికవే పర్యావరణ వ్యవస్థలకు ఆయువుగా నిలిచి ప్రాణాధారాలుగా పనిచేస్తాయి. భూమి మీదున్న అతిపురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళికి ఉన్న ప్రాముఖ్యం తెలియంది కాదు. మన పురాణాలు, ఉపనిషత్తులు, వేదాల్లో దీని ప్రస్తావన ఉంది. మన దేశానికి ఉత్తరాన పెట్టని కోటగోడలా నిలుస్తున్న హిమాలయాల కంటే ఆరావళి పర్వతాలే పురాతనమైనవి. దాదాపు 700 కిలోమీటర్ల పొడవున్న ఈ పర్వతశ్రేణి మరో రకంగా రక్షణ దుర్గంలా నిలుస్తున్నది. పడమర నుంచి తూర్పు ప్రాంతాలకు వీచే వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించి, థార్ ఎడారి విస్తరణకు లక్ష్మణరేఖలా నిలువడం దీని ప్రత్యేకత. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలను చల్లగా చూసే కొండదేవరగా ఆరావళిని చెప్పుకోవచ్చు. ఇక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దేశ రాజధాని ఢిల్లీకి ఊపిరితిత్తుల్లాంటివని చెప్పకతప్పదు. అలాంటి ఆరావళిని కార్పొరేట్, రియల్ ఎస్టేట్ శక్తులు ఇప్పటికే మైనింగ్‌తో, చెట్ల నరికివేతతో చెరపట్టి చేయాల్సిన నష్టం చేస్తూనే ఉన్నాయి. మరోవైపు ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు వేల ఎకరాల అడవులను ధ్వంసం చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన కేంద్రం మరింతగా దూకుడు పెంచి తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని చూసింది. దీనివల్ల మనకు తీరని నష్టం అని తెలిసినా పట్టించుకోలేదు. ఆరావళిని అంగడి సరుకుగా మార్చేందుకు, గనుల తవ్వకానికి రాచబాట పరిచేందుకు మోదీ సర్కార్ చేసని ప్రయత్నాలపై దెబ్బపడింది. వంద మీటర్ల ఎత్తువరకు మాత్రమే తవ్వకాలు జరపొచ్చని, అంతకన్నా ఎత్తున్నవి మాత్రమే పర్వతాలుగా పరిగణించాలని వితండవాదం చేసింది. శాస్త్రీయ విధానంలో ఏది అడవి, ఏది కాదనేది తేల్చిచెప్పాల్సిన కేంద్రమే ఎత్తును బట్టి అనుమతులను నిర్ధారించడం ద్వారా పర్యావరణ విధ్వంసానికి తోవ వేసింది. ఎత్తును బట్టి ఆరావళి పర్వతాలకు నిర్వచనమిచ్చే విధానాన్ని సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా నియమించిన కమిటీ కూడా తిరస్కరించింది. దాన్ని తోసిరాజని కోర్టు ముందు సలహాదారుగా ఆ ప్రతిపాదనే ఉంచి పక్కదారి పట్టించింది. అయితే ప్రజా ఉద్యమాన్ని కోర్టు కూడా పరిగణించింది. ఆరావాళి జోలికి వెళ్లవద్దని తేల్చింది. ఆయా రాష్ట్రాలకు సూచనలు చేసింది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఢిల్లీ కాలుష్యంపై ప్రజలు పోరాడాలి. అప్పుడే దేశానికి విముక్తి కలుగుతుంది. కాలుష్యంతో ఢిల్లీలో ఉండలేక పోతున్నానని కేంద్రమంత్రి నితిని గడ్కరీ స్వయంగా చెప్పడం చూస్తుంటే ఢిల్లీలో ఎంతటి దారుణ పరిస్థితులు ఉన్నాయో గమనించవచ్చు. అందువల్ల కేంద్రమే స్వయంగా రంగంలోకి దిగి రాజధానిని కాలుష్యం నుంచి బయటపడేసే మార్గాలను వెతకాలి.

# నకిరేకల్ లో ఘనంగా ఆత్మీయ సన్మాన సభ

**నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం**

**హాజరైన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం, (డిసెంబర్ 27)**






నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని, ప్రతి ఒక్కరూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రజలకు మనం సేవ చేస్తే తిరిగి అదే ప్రజలు మనల్ని ఆశీర్వదిస్తారని, అవకాశాలు అందరికీ రావు అని అవకాశం వచ్చిన వారు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు గ్రామాలలో ఎన్ని పనులు చేసిన ఏదో ఒక పని తక్కువగానే ఉంటుందని సాధ్యమైనంత వరకు ప్రజల అవసరాలను తీర్చే విధంగా గ్రామాభివృద్ధిని చేయాలని అన్నారు. వచ్చే ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. × నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి., గెలిపించినందుకు నకరేకల్ నియోజకవర్గ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేశారు నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పాలగా ప్రతి ఒక్కరికి కాపాడుకుంటా అని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి ఉన్నంత కాలం బిఆర్ఎస్ అధికారంలోకి రాదన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీలను అమలు అమలు చేయడానికి ఎప్పుడు సహకరిస్తానని, గ్రామీణ ప్రాంతాలలో డ్రైయినేజీ, సిసి రోడ్డు, ఇందిరమ్మ ఇండ్లలను నిర్మాణం చేపడతామని అన్నారు. పార్టీకి నష్టం చేసిన వారిని ఎన్నటికీ ఉపేక్షించమని, రానున్న ఎంపీటీసీ , జెడ్పీటీసీ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి అని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తెలంగాణ రాష్టంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని అన్నారు నకిరేకల్ మున్సిపాలిటీ 20 వార్డులు, చిట్యాల 12 వార్డులు లో కాంగ్రెస్ జెండా ఎకరాలని అన్నారు. ప్రజల మధ్యన ఉండే నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ ఆశీర్వదిస్తారని అన్నారు. ప్రభుత్వంకు పార్టీకి మంచి పేరు తెచ్చి,నా ఆయా గ్రామ పంచాయతీలను ఉత్తమ గ్రామా పంచాయతీ గా తీర్చిదిద్దాలి అని అన్నారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తుంది అని, అటువంటి ప్రచారాలు చేసే పార్టీలకు అత్య ఎన్నికలలో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని పార్టీ శ్రేణులకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరఫున నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ జీవో 252ను వెంటనే రద్దు చేయాలి

**టీఎస్ జేయు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27:**

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం జారీ చేసిన జీవో నెంబర్ 252 ను వెంటనే రద్దు చేయాలని టీఎస్ జేయు యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజు పటేల్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిజాన్ని వృత్తిగా భావించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఉరితాడు లాంటి జీవోను ప్రభుత్వం తీసుకువచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను, రక్షణను హరించేలా తీసుకువచ్చిన 252 జీవో ను వెంటనే రద్దు చేయాలని జర్నలిస్ట్ యూనియన్, సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరూ నిరసనలో డిమాండ్ చేశారు. జిల్లాకు రెండు అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేస్తామంటే యాజమాన్యాలు ప్రభుత్వాలు స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా జీవో నెంబర్ 252 తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ సంఘాల నాయకులు, విలేకరులు పాల్గొన్నారు.

# ఆలయ పునరుద్ధరణకు విరాళాల సేకరణ

**మణికంఠ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సాహితీ రాము**



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

సంగారెడ్డి లోని శ్రీ నవరత్నాలయ దేవస్థానం ఆలయ పునరుద్ధరణకు పూనుకున్నట్టు మణికంఠ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాహితీ రామ గురుస్వామి తెలిపారు. శనివారం దేవాలయంలో జరిగిన అయ్యప్ప స్వామి వారి మండల పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. సంగారెడ్డి లోని గురుస్వాములు మాతస్వాములు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణకు భక్తుల నుంచి విరాళాలు సేకరిస్తున్నట్టు ఆయన తెలిపారు ఆలయ ప్రాంగణం మొత్తం రాతిబండ వేయడం దేవాలయాన్ని మరమ్మత్తులు చేయడం తదితర పనుల నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నట్టు ఆయన తెలిపారు. సంగారెడ్డి లోని ప్రతి ఒక్కరూ ఈ సేవలో పాలుపంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ప్రకాష్, శ్రీశైలం గౌడ్, విశ్వనాథ్, పరమేశ్వర్ గౌడ్, మాణిక్ రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# డి సి కి శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి

మేడిపల్లి(అక్షర కలం)డిసెంబర్:27బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శైలజని పీర్జాదిగూడ మున్సిపల్ ఆఫీస్ లోమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.ఈ సందర్భంగా రవి మాట్లాడుతు బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మనిరాం నాయక్, మహ్మద్ మజర్, బర్రె నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# శివరాజు సుబ్బలక్ష్మి సాహిత్యం ఈ తరానికి పరిచయం కావల్సిన అవసరం ఉంది:ప్రముఖ విమర్శకురాలు ప్రొ. కాత్యాయని విద్మహే:

**హైదరాబాద్: డిసెంబర్ 27,( అక్షర కలం న్యూస్):**




"శివరాజు సుబ్బలక్ష్మి సాహిత్యం ఈ తరానికి పరిచయం కావల్సిన అవసరం ఉందని" ప్రముఖ విమర్శకురాలు ప్రొ. కాత్యాయని విద్మహే అభిప్రాయపడ్డారు. కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ సంయుక్తంగా రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన శివరాజు సుబ్బలక్ష్మి శతజయంతి సభకు ఆమె కీలకోపన్యాసకారులిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కాత్యాయని విద్మహే గారు మాట్లాడుతూ శివరాజు సుబ్బలక్ష్మి గారు సాహిత్యం, చిత్రకళలో రాణించిన తీరును, ఆ రంగాలలో ఆవిడ కనబర్చిన ప్రతిభను తెలుగు సమాజం తెలుసుకోలవాల్సిన అవసరం ఉందని, స్త్రీల సాహిత్యం సమాజానికి నిజమైన ప్రతిబింబంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాగతోపన్యాసం చేసిన కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సంచాలకులు ప్రొ. సి. మృణాళిని గారు సుబ్బలక్ష్మి గారు మహా రచయిత బుచ్చిబాబు గారి భార్య మాత్రమే కాకుండా ప్రముఖ రచయిత్రిగా, నవలకారిణిగా, చిత్రకారిణిగా తెలుగు సమాజం గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలుగు సాహిత్యంలో వీరిరువురు ఆదర్శ దంపతులుగా నిలిచారని ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహా రెడ్డి, శివరాజు సుబ్బలక్ష్మిగారి కుమారుడు ద్రోణంరాజు బుచ్చి వెంకట సుబ్బారావు, శీలా సుభద్ర దేవి, సి. భవానీ దేవి పాల్గొన్నారు. ఈ సదస్సులో శివరాజు సుబ్బలక్ష్మి గారి నవలలపై సింగరాజు రమాదేవి, కథానికలపై మురాడి శ్యామల, చిత్రకళపై వారణాసి నాగలక్ష్మి, పి. జ్యోతి గారు సుబ్బలక్ష్మి గారితో ఉన్న జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుశాఖ సహాచార్యులు, కేంద్ర సాహిత్య అకాడమి, తెలుగు సలహా మండలి సభ్యులు డా. ఎస్ రఘు గారు సమన్వయ కర్తగా వ్యవహరించారు.

# నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి.....

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు....**


**మెదక్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...**

**సీసీ కెమెరాలతో చట్ట వ్యతిరేక చర్యలపై ప్రత్యేక నిఘా....**

**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు....**

**మెదక్, డిసెంబర్ 27(అక్షర కలం):-**

నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని, పిల్లలు?పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు సూచించారు. పోలీసు శాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని ఎస్పీ తెలిపారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సీసీ కెమెరాల ద్వారా గుర్తించి సంబంధితులపై నాన్?బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని,డిసెంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్‌గా వేడుకలు నిర్వహించేందుకు పోలీసు అనుమతి లేదని, టపాసులు మరియు డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లకు మద్యం విక్రయించడం నేరమని హెచ్చరించారు.రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించడం, ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలు పగలగొట్టడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే మూసివేయాలని, బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమం నిర్వహించినా ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు.న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఆన్లైన్‌లో అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని ప్రజలను కోరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# జర్నలిస్టులకు వసతులు కల్పించండి

## జర్నలిస్టు సంఘాల (జేఏసీ) ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27**

:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పెన్షన్ పథకం, ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని, సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో 'మహా జాతర' నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి, జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలం కాదంటూ.. సభ ఘనంగా నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ, సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని, జీవో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ, గత పాతేకేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికి ఉన్నారని, సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే కోటేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వ ఏర్పాటులో కేబుల్ టీవీ, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని, గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని, ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్దాంతాలకు వెంటనే నిలిపి చేయాలని, సమస్యని సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశ వాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏమి చేయలేక, ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం, కె కరుణాకర్, వెంకటరత్నం, కోలా శ్రీనివాస్, కన్నూరి రాజు, పడాల వంశీ, ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్ శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి, బి రమేష్ కుమార్, ఎం శ్రావణ్ కుమార్, బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఏ ప్రతినిధులు సిహెచ్ వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజు నరసింహ, డివిఐన్ ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహ, సి.హెచ్.శ్రీధర్, ఎం పురుషోత్తం, డా.కే అంజిరెడ్డి, పి సుధాకర్ గౌడ్, వి నరేష్, పి అశోక్ గౌడ్, నీలం బాలరాజ్, కే రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి, వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్, బి ఎన్ చారి, రాజు, రియాజ్, ఎండి కరీం, సవల్కేర్ శ్రీధర్, మెడిశెట్టి వెంకటేశ్వర్, ఎస్ శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్, జె బాలకృష్ణ, నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్ శివప్రసాద్ గౌడ్, లక్వుద్దీన్, శోభన్ బాబు, వేణుగోపాల్, ఆర్ వి ఎల్ ఎన్ ప్రసాద్, దారం జగన్నాథం రెడ్డి, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నంబి పర్వతాలు, సి హెచ్ శ్రీనివాస్, రావికంటి శ్రీనివాస్, కె బాపురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.జర్నలిస్టు సంఘాల జేఏసీ ఏర్పాటుకన్వీనర్లుగా మామిడి సోమయ్య, కే కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, మమతా రెడ్డి, బైసా సంగీత, కో–కన్వీనర్లుగా శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి, సత్యం గౌడ్, లాయఖుద్దీన్, పురుషోత్తం, చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ, డి ఎల్ ప్రసాద్ లతో పాటు పలువురు కో– ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ ఏర్పడింది.

## కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా.... యాబన్నగారి రవితేజరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక...



కొల్చారం, డిసెంబర్27(అక్షర కలం):– మెదక్ జిల్లా కొల్చారం మండలం నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొల్చారం మండలం పైతర గ్రామ సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డిని శనివారం ఏడుపాయల గణపతి గెస్ట్ హౌస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవితేజ రెడ్డిని కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్న గారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు నన్ను సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను ఆసరా తీసుకొని నర్సాపూర్ శాసనసభ్యురాలు లక్ష్మారెడ్డి సహకారంతో కొల్చారం మండల అభివృద్ధి పనుల కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ నరేందర్ రెడ్డి, అరిగే రమేష్ కుమార్, బాగా రెడ్డి, వేమారెడ్డి, కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల తో ఆత్మీయ సమ్మేళనం..

.పాల్గొన్న మంత్రి ఎమ్మెల్యే బొజ్జు పటేల్..



**అక్షర కలం నిర్మల్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని జెకె ఫంక్షన్ హాల్ లో ఖానాపూర్ నియోజకవర్గనీ కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డ్ మెంబర్స్ ల తో ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ డాంకా మోగించాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గ్రామాలలో ప్రజలు అందే విదంగా చూడాలని అన్నారు.. కార్యక్రమానికి హాజరైన జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,

## నూతన సంవత్సరం వేడుకలపై నిబంధనలు

**పోలీసుల సూచనలు తప్పక పాటించాలి**

**జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్**

**అక్షరకలం నల్గొండ**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహానాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఒక ప్రకటన లో సూచించారు. జిల్లా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్పి హెచ్చరించారు. ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమాలు నిర్వహించరాదు. ఫామ్ హౌస్, క్లబ్స్, గేటెడ్ కమ్యూనిటీలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదు. వాటిని కూడా పరిమితి మించకుండా సౌండ్ వాడరాదు. ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్, ఆర్కె స్ట్రా సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మోతాదులో గల సౌండ్ సిస్టమ్ (డిజె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.–

**టాఫిక్ నిబ్బంధనలు....**

నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ, మిర్యాలగూడ దేవరకొండ, డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుంది. కావున ఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకుంటారని తెలిపారు.నల్లగొండ జిల్లా పరిధిలో ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు, అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపర్చాల్సి ఉంటుంది. ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్, రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.



**స్పెషల్ పార్టీలు...**

అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహానాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫి, వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించండి

**ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27:**

తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచార భవన్ లో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంకను కలసి 252 జీవో లో తీసుకు రావలసిన మార్పులను సూచించింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో– కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమిషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు సూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. అదే విధంగా వార, పక్ష, మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని తెలిపారు. జర్నలిస్టులకు విధించిన 30 సంవత్సరాల అనుభవ నిబంధనలను 15 సంవత్సరాలకు కుదించాలని కోరారు.



## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి....

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.....**

**మెదక్, డిసెంబర్ 27(అక్షర కలం):**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల దుర్గాభవాని మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. చైర్మన్ కు ఆలయ అధికారులు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో వనదుర్గా మాత కు ప్రత్యేక పూజలు చేసి శాలువా పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరంలో మరింత ఆనందంగా ఉత్సాహంగా ఉంటూ ప్రజల కోరికలు నెరవేరాలని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్, ఆలయ ఈవో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి వివేక్‌ను కలిసిన ఎర్ధనూర్ సర్పంచ్ జ్యోతి దుర్గాప్రసాద్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

శనివారం రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ని వారి నివాసంలో ఎర్ధనూర్ గ్రామ సర్పంచ్ పంబల్ల జ్యోతి దుర్గ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రులకు రాష్ట్ర సర్పంచుల యొక్క 29 అధికారాలను సర్పంచ్ లకు కల్పించాలని, నిధులను సకాలంలో విడుద చేయాలని, చెక్ పవర్ అధికారం పూర్తిగా సర్పంచులకే కల్పించాలని, గ్రామసభలలో చేసిన అభివృద్ధి పనులకు సరైన నిధులను అందించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సర్పంచులకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని,గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని సర్పంచ్ పంబల్ల జ్యోతి దుర్గాప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీహరి, మనసన్పల్లి ఏడుపాయల సర్పంచ్ గండం సుశీల, మరి నాయకులు రవీందర్, ఈదులకంటి ప్రసాద్, మల్లేశం, మోహన్ రాజ్ పాల్గొన్నారు.



### శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో ఘనంగా అయ్యప్ప స్వామి వారి మండల మహా పడిపూజ

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

శనివారం సంగారెడ్డి లోని శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారి మండల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేందర్ పంతులు ఆధ్వర్యంలో రాము స్వామి పూజ నిర్వాహణ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గురుస్వామి శ్రీశైలం గురు స్వామి గారి పాటలు ఆహుతులను అలరించాయి. పూజా అనంతరం తీర్థప్రసాదాలు అందించి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి గురు స్వాములు మాత స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాగ్నెట్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా 'ఫుడ్ ఫెస్టివల్'

**చిన్నారుల వంటకాలు అమోఘం..**

**తల్లిదండ్రులకు ఆటల పోటీలు**

**అక్షర కలం..**

స్థానిక మాగ్నెట్ పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థుల నైపుణ్యాన్ని చాటిచెప్పే విధంగా నిర్వహించిన 'ఫుడ్ ఫెస్టివల్' సందడిగా సాగింది. చిన్నారులు స్వయంగా తయారు చేసిన రకరకాల సాంప్రదాయ, ఆధునిక వంటకాలు అతిథులను కట్టిపడేశాయి. ?విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించడమే కాకుండా, వాటి ప్రాముఖ్యతను వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను చిన్నారులు ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విశ్వదీప్ సాగర్, రాహుల్, తదితర విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ ప్రదర్శన చూసేందుకు పట్టణంలోని పుర ప్రముఖులు, విద్యావేత్తలు భారీగా తరలివచ్చారు.?కేవలం విద్యార్థులకే




కాకుండా, వారి తల్లిదండ్రుల కోసం కూడా పాఠశాల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ?ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వాజీద్ మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.?విద్యార్థుల సందడి, తల్లిదండ్రుల కేరింతలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆసిఫ్, ఆనంద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కుష్టి వ్యాధిగ్రస్తులకు వితరణ





**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, ఎదురుగడ్డ లో గల లెప్రసీ కాలనీలో కుష్టి వ్యాధిగ్రస్తులకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఖమ్మం వారు 116 కుటుంబాలకు బియ్యం, నూతన వస్త్రాలు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎదురుగడ్డ సర్పంచ్ బట్టు అరుణ్ పాల్గొనీ వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ వారు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. సంస్థ వారు గత 28 సంవత్సరాలు నుండి కుష్టి వ్యాధిగ్రస్తులకు అనేక రకాలుగా మెడికల్ క్యాంపులు, బియ్యం, భోజనం, బట్టలు మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్టు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్టు అరుణ్, సంస్థ ప్రతినిధులు జాన్, రమేష్, జాన్ మోజస్,పీటర్ పాల్, మణిమ్మ మరియు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏమ్మెల్యే కోరం కనకయ్యును ను కలిసిన టీడీపీ నేత ముద్రగడ, సర్పంచ్ చందావత్ రమేష్ బాబు.



**ఇల్లందు / అక్షర కలం.**

ఇల్లందు ఏమ్మెల్యే కోరం కన్నకయ్యను ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ వంశీ నూతనంగా గెలించిన టీడీపీ విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఇల్లందు నియోజకవర్గ టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీగ్రామ పంచాయితీ అభివృద్ధికి సహకారం అందించాలి అని కోరగా వెంటనే స్పందించినశాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, అందరిని కలుపుకొని గ్రామ అభివృద్ధికి పని చేయాలి అని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి అని తెలిపారు. ముందుగా ముద్రగడ వంశీ, సర్పంచ్ చందావత్ రమేష్ ఏమ్మెల్యే కోరం కనకయ్యకు కు శాలువా కప్పి సత్కరించి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం టిడిపి నుండి గెలిచిన ఏకైక సర్పంచ్ చందావత్ రమేష్ బాబుకు ముద్రగడ వంశీ శాలువాతో సన్మానం చేసి స్వీట్ తిన్పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరం సురేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, టీడీపీ నాయకులు కారు నర్సయ్య, దాసరి గోపాలకృష్ణ, గోగేలా రాజేష్, గుగులోత్ రాందాస్, ముక్కు శ్రీవెద్,మాలోత్ రాము, కామ ప్రణయ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ వీరారెడ్డి భూసేకరణ విభాగం కు బదిలీ

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**



యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి గురువారం రాత్రి బదిలీ అయ్యారు. తెలంగాణ ఐఐసీ భూసేకరణ విభాగం ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం భువనగిరి జర్నలిస్టులు జీవి శ్రీనివాస్, యంబ నర్సింహులు, మల్లేశం, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్, వెంకటేష్ లు అదనపు కలెక్టర్ వీరారెడ్డి నికలిసి బదిలీ సందర్భంగా వీడ్కోలు పలికారు.

## ప్రేమ ప్రవాహిని రథోత్సవ యాత్రను విజయవంతం చేయండి

**భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి,**

**భువనగిరి యాదాద్రిభువనగిరి అక్షరకలం**




భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ముగించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని పుట్టపర్తి నుండి బయలుదేరిన శ్రీ సత్య సాయి బాబా ప్రేమ ప్రవాహిని దివ్య రథోత్సవ యాత్ర సోమవారం భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంటున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకాలని భువనగిరి సత్యసాయి బాబా సేవ సమితి నాయకులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇట్టి రథయాత్ర భువనగిరి పట్టణంలోని సాయిబాబా మందిరం నుండి మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు హైదరాబాద్ చౌరస్తా కు చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధించిన ప్రేమ, సేవ, ఐక్యత సోదర భావంతో పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, సత్యసాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

# అప్పుల అగాధంలోనూ అభివృద్ధి ఆగదు: మంత్రి పొంగులేటి



### - డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అనంతనగర్‌లో రూ. 2.25 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం.... మరో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన





**అక్షర కలం/ పాలేరు:**

నేలకొండపల్లి : "గత పాలకులు రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా.. పేదవాడి సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి మాటను ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి నేలకొండపల్లి మండలంలో పర్యటించారు.

**విద్యుత్ వెలుగులు.. కొత్త సబ్ స్టేషన్లు**

కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని అనంత నగర్‌లో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అదే వేదికపై ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న మరో సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు.

**ఏప్రిల్ లో రెండో విడత**


సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. "వచ్చే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇళ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తాం. మాట తప్పే ప్రసక్తే లేదు" అని ఆయన భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75% సర్పంచులు ఈ ప్రభుత్వానికి మద్దతు తెలపడం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

**నిరంతరాయంగా సంక్షేమ పథకాలు**

మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు నిరంతరాయంగా అందుతాయని మంత్రి వివరించారు. విద్యార్థుల పట్ల మమకారంతో కాస్మెటిక్ ఛార్జీలను 200%, డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు తెలిపారు. అనంతరం 55 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అజయ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

**యాదాద్రిభువనగిరి అక్షరకలం**



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. ఆదివారం ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చేరుకొని, వలిగొండ నుండి సుంకిశాలకు వేసే కొత్త రోడ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సుంకిశాల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం వలిగొండ మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను వలిగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో సర్పంచ్ లను సన్మానిస్తారు. మధ్యాహ్నం వలిగొండ లోని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంట్లో మధ్యాహ్న భోజనం ముగించుకొని నల్లగొండ జిల్లా పర్యటనకు వెళ్తారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా దూసుకుపోతున్న సర్పంచ్, ఉపసర్పంచ్




**వలిగొండ అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్ ముత్యాలు, ఉపసర్పంచ్ గొడ్డేటి సత్యం యాదవ్ గ్రామంలో ఉన్న సిసి రోడ్డు, బిటి రోడ్డు చుట్టూ పక్కన ఉన్న చెత్తను జెసిబి ద్వారా తొలగిస్తూ, విద్యుత్తు వైర్లకు అనుకోనున్న చెట్లు తొలగిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, కొప్పుల బాలరాజు, బండారి మైపాల్ రెడ్డి, దామర అనంత చారి, పోలేపాక నరసింహ, పిట్టల సుధాకర్, కొప్పుల మధు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా అమ్మినా.. కొన్నా కఠిన చర్యలు--డిఎస్పి శివరాం రెడ్డి

**అక్షరకలం నల్గొండ**



సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం మన ఆనవాయితీ. అయితే, కొంతమంది నిషేధిత చైనా మాంజా (సింథటిక్/నైలాన్ దారం) వినియోగిస్తుండటం వల్ల పక్షులు, మూగజీవాలు, మనుషుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేస్తోంది.

**కలిగే అనర్థాలు:** ఈ దారం గాజు పొడి, ఇతర రసాయనాలతో తయారు చేయబడటం వల్ల అత్యంత పదునుగా ఉంటుంది. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారుల గొంతు కోసుకుపోయి ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఆకాశంలో ఎగిరే పక్షులు ఈ దారంలో చిక్కుకుని, రెక్కలు తెగిపోయి మరణిస్తున్నాయి. ఈ ప్లాస్టిక్/నైలాన్ దారం భూమిలో కరగదు. దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ఈ దారం విద్యుత్ తీగలకు తగిలినప్పుడు విద్యుత్ ప్రవాహం జరిగి షాక్ కొట్టే ప్రమాదం ఉంది.

## నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బిసి కాలనీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం అకాడమి జూన్ లో ప్రారంభమయ్యే నాటికి తరగతి గదులు, విద్యార్థులు ఉండేందుకు డార్మెట్రీ, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఎంట్రన్స్ గ్రౌండ్, క్రికెట్ గ్రౌండ్, త్రాగునీరు, ఆట స్థలాల తో సహా పూర్తి చేయాలని ఇంజనీర్,కాంట్రాక్టర్ ల ను ఆదేశించారు. ఇందుకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని, అలాగే పనులు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, ఇంజినీర్,కాంట్రాక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## సహకార సంఘాలను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో సర్కార్

**నామినేట్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదు**

**ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో దురాలోచన**

**ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాజీ జెడ్పిటీసి, ప్రథమ సింగిల్ విండో చైర్మన్ ఆరోపణ**

**ఆత్మకూర్ (ఎం) అక్షర కలం**



సహకార సంఘ ఎన్నికల్లో గెలిచే సత్తా లేక పరోక్షంగా అధికారం రావాలని ప్రయత్నిస్తున్న అధికారపక్షం ఈ రెండు సంవత్సరాల పాలనలో రైతులకు రైతుబంధు పూర్తిగా వేయలేదు. వ్యవసాయ రుణాల మాఫీ పూర్తిగా రాలేదు. యూరియా కొరత తీవ్రంగా ఉంది. అందువల్ల రైతులు ఓటు వేయరని ఆలోచించి నామినేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాజీ జెడ్పిటీసి, ప్రథమ సింగిల్ విండో చైర్మన్ ఒక ప్రకటనలో ఆరోపించారు. చట్ట పరిధిలో ఇటువంటి చర్యలు చేపట్టలేరు. ఎట్టి పరిస్థితుల్లో ఓటు ద్వారానే పాలకవర్గాలను ఎన్నుకోవలసిన అవసరం ఉంది కాబట్టి వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఓటింగ్ ద్వారానే సహకార సంఘాలకు ఎన్నికలు జరపాల్సిందిగా మాజీ జెడ్పిటిసి ప్రథమ సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతి కంఠం పూర్ణచంద్ర రాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంజాల కృష్ణమూర్తి, అజీమ్, రాచమల్ల దుర్గయ్య, మహమ్మద్ అక్బర్, పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు పెద్ద ఎత్తున తీరుస్తాం

**ప్రతి పైసా ప్రజలకు పంచుతాం**

**వారం వారం ఇందిరమ్మ ఇల్లుల బిల్లులు చెల్లిస్తున్నాం**

**గత పాలకులు అందరినీ తాకట్టు పెట్టి 8.50 లక్షల కోట్ల అప్పు తెచ్చి సంక్షేమ పథకాలు చేపట్టలేదు**

**ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ అల్లకల్లోలం చేసింది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు పెద్ద ఎత్తున తీరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన పాలేరు నియోజకవర్గం లోని అనంత నగర్ లో 33/ 11 కెవి సబ్ స్టేషన్ ను ప్రారంభించి, మరో సబ్ స్టేషన్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రభుత్వం మన అందరిదీ వనరులు, సంపద పోగు చేసి ప్రతి పైసా ప్రజలందరికీ పంచుతాం తప్ప దోపిడీదారులు, పాలకుల కోసం కాదు అని అదే మా ముందున్న లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుంది ఉచితంగా 200 యూనిట్ల కరెంటు, తినడానికి సన్న బియ్యం, ఉండడానికి ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, ఎక్కడికన్నా ప్రయాణం చేయాలంటే ఉచిత %తీఎ% బస్సు సౌకర్యం, రైతులు పంటలు సాగు చేసేందుకు 24 గంటలు ఉచిత కరెంటు అన్నదాతలు పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు కింటాకు 500 చొప్పున బోనస్, పనిచేసుకుంటాము అంటే



వందరోజుల ఉపాధి కూలీ, ఆరోగ్యం బాగోలేదు అంటే ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం అన్ని సదుపాయాలు కల్పించి ఇది ప్రజల ప్రభుత్వం అనే నమ్మకం కలిగించాం కాబట్టే మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో 65% నుంచి 70 శాతం వరకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వదించారని తెలిపారు. ఆనాడు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఒక గదిలో అల్లుడు వస్తే ఎక్కడ పడుకోవాలి, మేకలను ఎక్కడ కట్టివేయాలని అవహేళన చేసిన కేసీఆర్ మాయ మాటలు చెప్పి 10 సంవత్సరాలు పరిపాలించి అదిగో ఇదిగో అని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు. కానీ ఇచ్చిన మాట మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు లక్షలతో ఒక్కో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లు ఖర్చు చేసి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం ప్రతి వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మన వనరులు మన ప్రజలకు పంచుకోవచ్చు, వాడుకోవచ్చు అని శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే గత పాలకులు చేయాల్సిన పనులు చేయకుండా ఈ రాష్ట్రాన్ని, ప్రజలందరినీ తాకట్టు పెట్టి ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పు తెచ్చి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు చేపట్టలేకపోయారని విమర్శించారు. తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని గత ఎన్నికల్లో మేమందరం విజ్ఞప్తి చేయగా రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారు, పాలన వ్యవస్థ ను గాడి తప్పించారు వారు అల్లకల్లోలం చేసినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా చేపడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రాష్ట్రంలోని 96 లక్షల కుటుంబాలకు ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం 13,500 కోట్లు ప్రజల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. మహిళలంతా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి ప్రతి నెల 8,600 కోట్లు చెల్లిస్తుంది అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి పంపిణీ చేస్తున్నాం, మహిళలను మహాలక్ష్మిలుగా చూసే ప్రభుత్వం వారికి మొదటి సంవత్సరం 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందజేసిందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో 65 శాతం కుటుంబాలకు 200 యూనిట్ల కింద ఉచిత విద్యుత్తు అందజేస్తున్నామని తెలిపారు.

# సత్తుపల్లి మున్సిపల్ సమస్యల పోరుకు బీజేపీ సన్నాహక సమావేశం

**అక్షర కలం/ సత్తుపల్లి**

సత్తుపల్లి మున్సిపల్ సమస్యలపై రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణపై సన్నాహ సమావేశం బీజేపీ పట్టణ అధ్యక్షులు బాణోత్ విజయ్ అధ్యక్షతన సత్తుపల్లి బీజేపీ కార్యాలయంలో ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి పట్టణానికి నూతనంగా ప్రభారీగా నియమితులైన పాలేరు నియోజకవర్గంలో పోటీచేసిన బీజేపీ అభ్యర్థి నున్న రవి కుమార్ మరియు పార్లమెంట్ కన్వీనర్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొని సత్తుపల్లి పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో విస్తృత స్థాయిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త తమ తమ వార్డుల్లో ప్రజల సమస్యలను గుర్తించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, అభ్యర్థులను ముందుగానే సిద్ధం చేస్తూ ఈసారి సత్తుపల్లి



మున్సిపాలిటీలో బీజేపీ జెండా రెపరెపలాడించడం ఖాయమని ఈ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్,కౌన్సిల్ సభ్యులు ఎస్.కె రహమతుల్లా, ఉపాధ్యక్షులు మన్నెం నర్సింహమూర్తి,కార్యదర్శి కార్తీక్ యాదవ్,కోశాధికారి మగసాని ప్రసాద్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరిరావు,తొర్లపాటి సాయి వర్ధన్,బండి ఆంజనేయులు,మంద సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత విషయంలో రాజీ పడేది లేదు..

**ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**

**పంటల మార్పిడితోనే భూసారం పెంపు.. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి..**

**ఆయిల్ ఫామ్ ద్వారా అధిక లాభాల**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి డిసెంబర్ 27 అక్షర కలం**





ఓదెల మండలం కొలనూరు గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.95 లక్షల రూపాయలతో నూతన తారు రోడ్డు నిర్మాణానికి మరియు కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి మరియు మీర్జంపేట గ్రామాల్లో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ కోసం 2 కోట్ల 55 లక్షల రూపాయలతో మరియు ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.రోడ్ల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధచూపాలన్నారు. అలాగే రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. దీనివల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటలను వేసేందుకు శ్రద్ధ చూపాలన్నారు. ఈ పంట వల్ల సుదీర్ఘకాలం లాభాలు వస్తాయన్నారు. వచ్చే జూన్ మాసంలో రైతులకు పంటలపై సూచనలు సలహాలు ఇచ్చేందుకు పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రజ్ఞులతో సదస్సు నిర్వహించనున్నట్టు చెప్పారు. రైతులకు మేలు చేయడమే ఒక రైతు బిడ్డగా తన ధ్యేయమని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని టేలెంట్ ప్రాంతం నుండి కాలువ నీరు ప్రాంత రైతులకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని రైతులు పండించిన పంట అనంతరం కొయ్య కాలును కాల్చ వద్దని తద్వారా భూమిలో ఉన్న సారవంతం కోల్పోతా మని తెలిపారు. నియోజకవర్గంలోని కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసేందుకు ఉపాధి హామీ పథకం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గతంలో తాను సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చినప్పుడు ప్రజల కోరిక మేరకు బీటీ రోడ్డుల నిర్మాణానికి హామీ ఇచ్చానని ఆ హామీ నెరవేర్చడానికి కోట్ల రూపాయల నిధులతో మీ ముందుకు వచ్చానని తెలిపారు. అలాగే రోడ్లపై కేజీ వీల్స్ నడపకుండా చూడాలని రైతులను కోరారు. రోడ్డు నిర్మాణానికి ఇరు ప్రక్కల ఉన్న రైతులు 33 ఫిట్ల రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు ఎంపీపీ లు మార్కెట్ చెర్మన్, సింగల్ విండో చెర్మన్ లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిలిటెంట్ పోరాటాలకు పిలుపు



**శ్రామిక విభజనను వ్యతిరేకిద్దాం**

**సీఐటీయూకు అనేక సవాళ్లు**

**2026 కార్మిక సంఘాలకు కీలక ఏడాది**

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మె**

**సీఐటీయూ ఖమ్మం జిల్లా కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో సంఘం జా తీయ ఉపాధ్యక్షులు ఏకే పద్మనాభన్. జాతీయ కోశాధికారి సాయిబాబు, వ్యవసా య కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్**

**ఖమ్మంలో కార్మికుల భారీ ర్యాలీ**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



మిలిటెంట్ పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని సీఐటీయూ జ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ ఏకే పద్మనాభన్ పిలుపునిచ్చారు. 2026 ఏడే ది శ్రామికలోకానికి కీలక సంవత్సరం అవుతుందన్నారు. మోదీ ప్రభుత్వ శ్రామి క వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సాధారణ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో నూతనంగా నిర్మించిన సీఐటీయూ జిల్లా కార్యాలయం (బీటీ రణదివే) భవనాన్ని పద్మనాభన్ శనివారం ప్రా ంరంభించారు. అంతకుముందు ఖమ్మం పెవిలియగ్రౌండ్ నుంచి గట్టయ్యసెంట ర్ లోని భవనం వరకు నిర్వహించిన ర్యాలీలో సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, ఎ ఎలదుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య తదితరులతో కలిసి పాల్గొన్నా రు. యూనియన్ జెండాను సీనియర్ నాయకులు పి.రాజారావు ఆవిష్కరించిన అనంతరం భవనాన్ని పద్మనాభన్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

**వర్గపోరాటాల్లో సీఐటీయూ పాత్ర భిన్నం**

బీటీ రణదివే పేరుతో ఉన్న స్మారక భవనాన్ని ప్రారంభించే అవకాశం రావటాన్ని గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. అందుకు ఖమ్మం జిల్లా సీఐటీయూ కమిటీ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రకటించారు. సీటు అన్ని ట్రేడ్ యూనియన్ల వ ంటిది కాదన్నారు. వర్గపోరాటాలు నిర్వహించటంలో దీని పాత్ర భిన్నమైనదని, స వాళ్లతో కూడుకున్నడి అన్నారు. ఇది ఎప్పుడూ వర్ణసంకరణ విధానాలకు పాల్పడ లేదని తెలిపారు. అనేక సవాళ్లను 1974 ఎమర్జెన్సీ సమయంలో, పీవీ నర్సింహా రావు ప్రవేశపెట్టిన సంస్కరణల సమయం. నయా ఉదారవాద ఆర్థిక విధానాల సమయంలో సీఐటీయూ అనేక సవాళ్లు ఎదుర్కొందన్నారు. అయినా ఇటు కార్మి కుల కోసం. అటు కర్షకుల కోసం సంయుక్త కార్మిక మంచ్ అనే పేరుతో పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందన్నారు. 31 డిసెంబర్న విశాఖపట్నంలో జరిగే సీఐటీ యూ ఆలిండియా మహాసభలో ఫిబ్రవరి 12న దేశం యావత్తు సాధారణ సమ్మె లో పాల్గొనాలని పిలుపునిస్తామని ప్రకటించారు. మోడీకి వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె పిలుపు సంబంధించి చాలా ఎక్కువ సంఖ్యలో మిలిటెంట్గా పాల్గొనాలని తన ఆకాంక్ష అన్నారు. బీటీ రణదివే భవనం కేంద్రంగా ఈ పిలుపునకు, ఆ తం ద్వైత జరిగే పోరాటాలకు పెద్ద ఎత్తున స్పందించాలని కోరారు. తెలంగాణ కార్మిక లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శ్రామికులను విభజించే విధానాన్ని కేం దం కొనసాగిస్తుందన్నారు. మతపరమైన విధానాలను తీసుకొచ్చి విభజనకు పా ల్పడుతున్నారన్నారు. అచ్చేదిన్ అని చెప్పారు... మంచి రోజులు ఎక్కడొస్తున్నాయ ని ప్రశ్నించారు. ఐక్య పోరాటాలే శరణ్యమన్నారు. సంయుక్త కిసాన్ మంచ్ పేరు తో అన్ని కార్మిక సంఘాలు కలిసి పోరాటం చేస్తున్నాయన్నారు. 2026 శ్రామిక వర్ణానికి ముఖ్యమైన సంవత్సరంగా ఉండబోతుందన్నారు.

**కార్పొరేట్లకు బీజేపీ ఊడిగం: ఎం. సాయిబాబు**



కార్పొరేట్లకు బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సీఐటీయూ జాతీయ కోశాధిక రి ఎం.సాయిబాబు విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వేధికైన ఖమ్మ 0 జిల్లా సీఐటీయూ భవనానికి బీటీ రణదివే పేరుపెట్టడం గొప్ప గౌరవంగా భా విస్తున్నానని అన్నారు. సీఐటీయూ అంటే ఐక్యత పోరాటం అని తెలిపారు. నయ – ఉదారవాద విధానాలను తిప్పికొట్టాలన్నారు. దేశప్రజల ఐక్యతకు చిచ్చుపెట్టడ మే బీజేపీ లక్ష్యమన్నారు. కార్మిక, శ్రామిక ప్రజానీకానికి సీఐటీయూ నూతన భవ నం ఉద్యమ వేదిక కావాలని పిలుపునిచ్చారు.

**వేతన కుదింపుకే ఉపాధిహామీ ఎత్తివేత**

ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేస్తే పట్టణాలపై ఒత్తిడి పెరిగి కూలీ రేట్లను తగ్గించొచ ్చనే పెట్టుబడిదారి ఆలోచనను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని వ్యవసాయ కార్మికసంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఉపాధిహామీ ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ కార్మికులది మాత్రమే కాదని, రైతులు, కార్మికులందరిదీ అని సూచించారు. ఉపాధిహామీ పోతే ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుందన్నారు. కార్మికలోకంతో పాటు ప్రజల ఇబ్బందులు పెరుగుతాయనా ్నరు. ఉపాధిహామీ మొత్తం శ్రామికులదని వివరించారు. చంద్రబాబు శిష్యుడు రే వంత్రెడ్డి లక్షల ఎకరాల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని, దీని వల్ల ఉపాధి పోతుందని అన్నారు. కార్మిక కోట్లతో వ్యవసాయ కార్మిక చట్టాలనీ %ూా% రద్దువుతాయని తాము ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.జీరాంజీ చట్టంతో ఉపాధి ఉండకపోగా కార్పొరేట్లు ఎంట్రీ ఇస్తారని తెలిపారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హిట్లర్ లాంటివాళ్లే ఎర్రజెండాను చూసి ఆత్మహత్య చేసుకున్నా రని. ఏదోఒకరోజు నరేంద్రమోదీకి కూడా ఆ గతి పడుతుందని హెచ్చరించారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ బహి రంగ సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, బి.మధు, రాష్ట్ర నాయక రాలు జ్యోతి, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, రాష్ట్ర ఉప ాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, ఎస్ డబ్ల్యూఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వజ్రా ల శ్రీనివాసరావు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావ 3. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య, సీఐటీయూ జిల్లా ఆఫీస్బేరర పెరుమాళ్లపల్లి మోహన్రావు, వై.విక్రమ్. ముదాం శ్రీనివాసరావు, చలమల వి ఠల్రావు, జిల్లా ఉపేందర్, బి.కోటేశ్వరి, బండారు యాకయ్య, ముత్తేమాల ప్రసా ద్. ఎం.తిరుమలాచార్యులు, మల్లూరు చంద్రశేఖర్, జలారపు మంగమ్మ తదితరు లు పాల్గొన్నారు.

## కనేకల్ సర్పంచ్ నాగరాజుకు సన్మానం



మాడుగులపల్లి డిసెంబర్ 27 అక్షర కలం

మాడుగులపల్లి మండల పరిధిలోని కనేకల్ గ్రామ సర్పంచ్ సంద్రాల నాగరాజుకు కనేకల్ హెూమియోపతి మెడికల్ ఆఫీసర్ చందన సర్పంచ్ కి సన్మానం చేశారు అనంతరం అక్కడున్న సమస్యలపై సర్పంచ్ నాగరాజుకు కి వివరించారు అనంతరం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెూమియోపతి సిబ్బంది జోసెఫ్, రోజా, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దళ్ సింగ్, లక్కినేనిలను అభినందించిన కేటీఆర్



అక్షర కలం/ ఇల్లందు:

టేకులపల్లి, ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ నాయక్, టేకులపల్లి సొసైటీ మాజీ చైర్మన్ లక్కినేని సురేందర్ లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్ కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పరిచయం చేశారు. ఈ సందర్భంగా దళ్ సింగ్, సురేందర్ లు భద్రాచల రామాలయం నుంచి ప్రత్యేకంగా తెచ్చిన స్వామి వారి శాలువ, లడ్డు ప్రసాదాన్ని యువనేత కేటీఆర్ కు అందజేశారు. అనంతరం కేటీఆర్ ఇరువురు నేతలను అభినందిస్తూ.. మీ చేరిక బీఆర్ఎస్ కు మరింత బలం చేకూర్చిందని, రాబోయే రోజుల్లో ఇల్లందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ను తిరుగు లేని శక్తిగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, బి ఆర్ ఎస్ వ్యవస్థాపకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ దిండిగాల రాజేందర్ తదితరులు ఉన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు వైకుంఠపురం ముస్తాబు



సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

ఈనెల 30 వ తేదీనజరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు సంగారెడ్డి సమీపంలోని వైకుంఠపురం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతోంది. ముక్కోటి ఏకాదశి, ద్వాదశి రెండు రోజులు వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్టు శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చిదిద్దారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు దర్శనానికి వస్తారని వారికి ఏ ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని ఆయన అన్నారు. అలాగే జనవరి 11వ తారీఖున సంగారెడ్డి చౌరస్తా నుండి ఆలయం



వరకు రథయాత్ర ఉంటుందని జనవరి 13వ తారీకు గోదారంగనాథ స్వామి కళ్యాణం లో సుమారు 1000 జంటలు పాల్గొంటారని ఆలయ అర్చకులు తెలిపారు. 14 అడుగుల ఎత్తులో కొలువైన దివ్యమూర్తి భక్తులకు కొంగుబంగారమై వెలిసిన విరాట్ వెంకటేశ్వర స్వామిని ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం...

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### 9 నెలల కాలంలో సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణ పనులు పూర్తి

### రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





అక్షర కలం/ ఖమ్మం/ఏదులాపురం:

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు కూడా ఎక్కడ తగ్గకుండా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగా లేకపోయినా ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, వీటిని 8 నుంచి 9 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి గత 2 సంవత్సరాల కాలంలో 221 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీలో అవసరమైన రోడ్లు, డ్రైయిన్, త్రాగునీటి సరఫరా, ఇతర పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీనీ రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 530 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రాబోయే 3 సంవత్సరాల కాలంలో రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఆత్మగౌరవంగా భావించే సొంతింటి కలలను నెరవేర్చే దిశగా ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు రెగ్యులర్ గా చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 45 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల కార్యాలయ పనులు కూడా వడి వడిగా సాగుతున్నా యని, రాబోయే ఆగస్టు నాటికి ప్రజలకు ఈ సముదాయం అందుబాటులోకి తీసుకొని రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 13 శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నా యని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయా లకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయాలతో కూడిన వెయిటింగ్ హాలు, లాంజ్, అధికారులకు మంచి ఛాంబర్స్ తో కలెక్టరేట్ కంటే మెరుగ్గా మండల సముదాయ కార్యాలయ భవనాన్ని మంత్రి సూచనలు మేరకు డిజైన్ చేశామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం తదుపరి ఖమ్మం రూరల్ మండలంలోని 129 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఆర్డీఓ నరసింహా రావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, అధికారులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని కలిసిన పెద్దాపూర్ గ్రామ సర్పంచ్



సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

సదాశివాపేట మండలం పెద్దాపూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ గా విజయం సాధించిన మనీషా – బాలరాజ్ గౌడ్ శనివారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నూతన సర్పంచ్ దంపతులకు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటు, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు . గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు, సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## సిఎం రెవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా క్రీడల్లో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెల్తుంది:రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి:

హైదరాబాద్: డిసెంబర్ 27,( అక్షర కలం న్యూస్):

36వ సౌత్ జోన్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్ 2025 ను ప్రారంభించారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజీఎంసీ బాలయోగి స్టేడియం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మొన్న జరిగిన గ్లోబల్ సుమ్మిట్ లో క్రీడా శాఖ కు అధిక పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు.



మత్తు వదలండి – మైదానాలు చేరండి అనే నినాదం తో సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకనుగుణంగా ప్రభుత్వం ముందుకెళు _ందని తెలిపారు. ఈ పోటీలను నిర్వహించిన తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ను అభినందించారు. ఈ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్ లో సుమారు 800 మంది స్విమ్మర్ లు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి , తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు

## సర్పంచ్‌కు ఘణ సన్మానం:

– భూ నిర్వహితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్రాంరెడ్డి

2026 – జనవరి చివరి వారంలో పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,27)

మరికల్ మండల కేంద్రంలో భూ సంరక్షణ కమిటీ మద్దతుతో మరికల్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యారు.శనివారము భూ నిర్వహితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి వెంకట్రామిరెడ్డి, సిఐటి జిల్లా కార్యదర్శి బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, మరికల్ మండల కేంద్రంలో సూర్య మోహన్ రెడ్డి, ఇంటి ఆవరణ యందు సర్పంచ్ గుప చెన్నయ్య, ఉపసర్పంచ్ కాజా, వార్డ్ మెంబర్లు, పెంట మీది రాజేశ్వరి రాఘవేందర్, గౌడప్ప వాళ్ళ లక్ష్మి రఘు, గొల్ల వసంత, కే చంద్రకళ హరీష్ కుమార్, పోలేమోని అశోక్, జోగు రామేశ్వరి మల్లయ్య, కొండేటి రాధా, వార్డ్ మెంబర్లకు,సన్మానించారు. అనంతరం గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, బలరాం, మాట్లాడుతూ సర్పంచ్ గుప చెన్నయ్య మరికల్ గ్రామాన్ని అభివృద్ధి సర్పంచ్ గా ఎన్నిక గుప చెన్నయ్య, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలని అన్నారు. స్వచ్ఛమైన పాలన అందించాలన్నారు. మరికల్ నీ ఆదర్శ గ్రామంగా తీర్చాలని కోరారు. మరికల్ గ్రామ ప్రజలకు భూ సంరక్షణ కమిటీ సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు.సర్పంచ్ గుప చెన్నయ్య మాట్లాడుతూ మరికల్ ను ఐదు సంవత్సరాలలో ఆదర్శ



గ్రామంగా చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బి వీరన్న, లంబడి రాములు మాట్లాడుతూ భూ సంరక్షణ కమిటీ, ఎమ్మెల్యే ఎలక్షన్లో, స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు భూ సంరక్షణ కమిటీ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మరికల్ మండల కేంద్రంలో449 సర్వే నెంబర్ గల భూబాధితులకు సంక్రాంతి పండగ చివరి వరకు పట్టా పాస్ పుస్తకాలు అందజేయాలని ఈ సభా కార్యక్రమంలో తెలిపారు. సమస్యను అధికారులతో, జిల్లా నాయకులతో, తొందరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరికల్ భూ సంరక్షణ కమిటీ అధ్యక్షులు బసాయపల్లి మల్లేష్, కోశాధికారి భీమరాజు, రాజ మల్లేష్, జి గోవర్ధన్, రాజమల్లప్ప, అజ్జ కొల్లి సాయప్ప, టైసన్ రఘు, రవి, బొంబాయి గోపి, దండు లక్ష్మయ్య, పెద్ద ఎంకమ్మ వాళ్ల లక్ష్మమ్మ, అనురాధ, రాధిక, మైబామ్మ, మహిళలు భూ బాధితులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కాటేకొండ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అనుమానంతో వివాహ బంధాలు తెగుతున్నాయి

## సఖ్యత - వన్ స్టెప్ సెంటర్

## నమ్మకమే దాంపత్యానికి పునాది

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27:**

సంసార జీవితం నమ్మకం మీద నిలబడిన సున్నితమైన బంధం. ఆ నమ్మకానికి చిల్లు పడితే అనుమానం చోటు చేసుకుంటుంది. అనుమానం పెరిగితే ప్రేమ తగ్గుతుందిబీ ప్రేమ తగ్గితే కుటుంబం చీలిపోతుంది. నేటి సమాజంలో అనవసర అనుమానాల కారణంగా ఎన్నో వివాహ బంధాలు తెగిపోతున్నాయన్నది ఆందోళన కలిగించే వాస్తవం.

**సాంకేతికతే అనుమానాలకు కారణమా?**



సాంకేతిక పురోగతితో మన జీవితం సులభమైంది. అయితే అదే టెక్నాలజీ అనుమానాలకు దారితీస్తోంది. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, వాట్సాప్ చాట్లుఇవి కొన్ని సందర్భాల్లో అపార్థాలకు కారణమవుతున్నాయి. ఫోన్‌లో వచ్చిన ఒక సందేశం, ఆలస్యంగా వచ్చిన ఒక కాల్, సోషల్ మీడియాలో కనిపించిన ఒక ఫోటో అనుమానాల విత్తనాలుగా మారుతున్నాయి.

**సంభాషణ లోపమే సమస్య**

అనుమానం పెరగడానికి ప్రధాన కారణం సరైన సంభాషణ లేకపోవడమే. దాంపత్యంలో ఒకరితో ఒకరు మనసు విప్పి మాట్లాడకపోతే, చిన్న విషయాలు పెద్ద సమస్యలుగా మారతాయి. ఉద్యోగ ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యతలు కలిసి మాట్లాడే సమయాన్ని తగ్గిస్తున్నాయి. ఫలితంగా అపార్థాలు పెరుగుతున్నాయి.

**పిల్లలపై పడుతున్న ప్రభావం**

తల్లిదండ్రుల మధ్య అనుమానాలు, కలహాలు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వారి మనసుల్లో భయం, అస్థిరత పెరుగుతోంది. చదువుపై దృష్టి తగ్గడం, మానసిక ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఒక కుటుంబం చీలిపోతే దాని ప్రభావం తరతరాలకు వ్యాపిస్తుంది.

**పరిష్కారం ఏంటి?**

అనుమానం వచ్చినప్పుడు ఆరోపణలు చేయకుండా ప్రశాంతంగా మాట్లాడటం అత్యంత అవసరం. నిజాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. పరస్పర గౌరవం, ఓర్పు, సహనం అలవర్చుకోవాలి. అవసరమైతే కుటుంబ పెద్దలు లేదా కౌన్సిలర్ల సహాయం తీసుకోవడం మంచిదే.



**బంధాన్ని కాపాడే మార్గం**

వివాహం ఒక ఒప్పందం కాదుబీ అది బాధ్యతతో కూడిన బంధం. అనుమానాలకు చోటివ్వకుండా నమ్మకాన్ని కాపాడుకుంటేనే ఆ బంధం బలంగా నిలుస్తుంది. ప్రేమ, విశ్వాసం, సంభాషణఈ మూడు ఉంటే ఏ అనుమానమూ వివాహ బంధాన్ని తెంచగలదు

రాజలింగు మోతె, అడ్వకేట్ అండ్ (ట్రైన్డ్ మీడియటర్)

# హరీష్ రావు కోటలో కాంగ్రెస్ జెండాలు

## గులాబీ జెండాలకు గుబులు

## సర్పంచ్ ఎన్నికల లో హరీష్ రావు పతనం

## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## పదేండ్ల టిఆర్ఎస్ పరిపాలనలో గ్రామాలకు ఒరిగిందేమీ

## జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, సిద్దిపేట్ డిసెంబర్ 27 :**

సిద్దిపేటలో హరీష్ రావు పతనం ప్రారంభమైందని రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన సిద్దిపేటలో ఎగరబోయేది కాంగ్రెస్ జెండా అని జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం నాంచారు పల్లి గ్రామ సర్పంచ్ పురమాండ్ల నరసింహారెడ్డి, రాజగోపాల్ పేట సర్పంచ్ చేర్యాల వాణి కృష్ణలు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి వారికి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో బెదిరింపు రాజకీయాలు ఎక్కువ అయ్యాయని, దౌర్జన్యంగా, గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను హరీష్ రావు తన పార్టీలోకి లాక్కుంటున్నాడని, అయినప్పటికీ పలువురు సర్పంచులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వచ్చే ఎంపీటీసీ, జడ్పిటిసి, మునిసిపల్ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో సత్తా చాటుతామని హరీష్ రావు పతనాన్ని ప్రారంభిస్తామని అన్నారు.



నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ నేతృత్వంలో పార్టీ రోజురోజుకు బలం పుంజుకుంటుందని అన్నారు. అనంతరం పూజల హరికృష్ణ మాట్లాడుతూ హరీష్ రావు నియంత్రణ, ఏకపక్ష విధానాలకు విసిగిపోయి పలువురు పార్టీలో చేరుతున్నారని అన్నారు. రెండేళ్ల ప్రజాపాలన సంక్షేమ పథకాలతో పాటు, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను గ్రామ గ్రామాన తిరుగుతూ వివరిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో హరీష్ రావు ను ఓడ కొట్టడమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, అంబటి మహేష్ గౌడ్, బాలరాజు కృష్ణమూర్తితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో జర్నలిస్టులకు శిక్ష ఎందుకు?

## రెండు కార్డుల విధానం దేనికి

## జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు అవసరమా

## జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా

## మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లు ఎన్ని

## పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా

## 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

## ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు జారీ చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమస్యలపై వినతిపత్రం..

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**








జర్నలిస్టులపై ఎందుకుకీ కక్ష...ప్రజా పాలన పేరుతో మాకెందుకు శిక్ష అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు సూటిగా ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న 252 జీవోను సవరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే-టీజేఎఫ్ హెచ్143) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన బయటయింపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో కొంత అసంతృప్తికరంగా ఉందన్నారు. ఆ జీవోను సవరించి విడుదల చేయాలన్నారు. అక్రిడేషన్ల కార్డుల జారీలో కోత ఎందుకని ప్రశ్నించారు. జర్నలిస్టులను విభజించి పాలిస్తారా అంటూ అసహన వ్యక్తం చేశారు. రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ప్రజా పాలనలో పాత్రికేయులను పగబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల నడుమ చీలిక చిచ్చు ఎందుకు పెడతారు అంటూ మండిపడ్డారు. జర్నలిస్టుల కుటుంబాలే మీకు భారమయ్యాయా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మా కార్డుల కోతతో మీకు మిగిలే కోట్లన్ని చెప్పాలని ప్రశ్నించారు. పొమ్మనలేక జర్నలిజానికి పొగ పెడతారా అంటూ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన జర్నలిస్టుల గుర్తింపును రద్దు చేస్తారా..? అంటూ ప్రశ్నించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు సాధించేవరకు ఆందోళన కొనసాగిస్తామని, 252 జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు వినతిపత్రం అందజేశారు.

## అల్లం నారాయణ ఆధ్వర్యంలోని జర్నలిస్టులకు న్యాయం...

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్ హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో అక్రిడేషన్ కార్డులు జారీ కావడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, , టెంజు కార్యదర్శి శ్రీహరి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, జిల్లా కమిటీ మరియు కార్యవర్గసభ్యులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27:**








జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా, అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో పిసిపిఎన్డిటి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరం నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు నమోదు అయి ఉండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఏంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరాలు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్జిఓ డా, చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా, నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పాల్గొన్నారు.

# మానుకోట బయలుదేరిన దిండిగాల దండు.

**ఇల్లందు / అక్షర కలం.**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ కేంద్రం నుండి భారీ ఎత్తున వాహనాలలో శనివారం దిండిగాల దండు బయలుదేరింది. బయలుదేరిన వారిలో బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్, ఇల్లెందు టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బౌవ్ సింగ్ నాయక్, మూలగుండ్ల ఉపేందర్ రావు, లలిత్ పాసి, వీరస్వామి కటకంచి, పరికపల్లి రవి గౌడ్, బజారు సత్యనారాయణ, ఎర్రవెల్లి కృష్ణయ్య, టౌన్ మహిళా నాయకురాలు మదర్ బి, తమ్మల సుదర్శన్,శ్రీకాంత్ ,సునీల్, అక్బర్ బాషా ,ఎదలపల్లి రేణుక , ఇమ్రాన్ ఫైనాన్స్, తదితరులు పాల్గొన్నారు.





# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసిన ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు**







**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ : అక్షర కలం**

షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అచ్చంపేట ఎంపీడీవో పాలకొండ మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నాడ ప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, గూనెల్లి రమేషప్ప, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, జనార్ధన్ గౌడ్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అన్ని క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది:

**తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి:**

**హైదరాబాద్: డిసెంబర్ 27,( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):**

రాష్ట్రంలో అన్ని క్రీడలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం ఇస్తుందని తెలంగాణ క్రీడా శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి అన్నారు. యువత పెడదోవ పట్టకుండా క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.పుణె వేదికగా జరగబోతున్న గ్లోబల్ సైక్లింగ్ ఈవెంట్ ట్రోఫీ టూర్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ టూర్ కు సంబంధించిన ట్రోఫీ , జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....ఇలాంటి గ్లోబల్ ఈవెంట్ ఇండియాలో జరగడం గర్వకారణమన్నారు బజాజ్ పుణే గ్రాండ్ టూర్ భారత్ లో తొలి యుసిఐ క్లాస్ 2.2 అంతర్జాతీయ స్టేజ్ సైక్లింగ్ రేస్ రూపకల్పన చేసిన నిర్వాహకులను అభినందించారు. పూణే నుండి ప్రారంభం అయిన ఈ పోటీలో యుసిఐ లో నమోదు అయిన జాతీయ, అంతర్జాతీయ జట్లు పాల్గొంటున్నాయని,కార్యక్రమం ద్వారా భారత్ ప్రొఫెషనల్ గ్లోబల్ రోడ్ సైక్లింగ్ వ్యవస్థలో అధికారికంగా అడుగుపెట్టడం సంతోషదాయకన్నారు.




ముమ్మందు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా ఈ పోటీలను ప్రారంభించడానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పూణే గ్రాండ్ టూర్ ప్రారంభించడం అభినందనీయమని, ప్రభుత్వాలు ఏవైనా క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలపాల్సిందేనన్నారు.భవిష్యత్తులో భారత్..ప్రపంచ స్థాయి యుసిఐ ఆమోదిత స్టేజ్ రేస్‌లను నిర్వహించగల సామర్థ్యాన్ని సాధించేందుకు ఇది తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. బజాజ్ పుణే గ్రాండ్ టూర్‌కు 40కి పైగా దేశాల నుంచి పాల్గొనడం గర్వకారణం అని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో క్రీడలకు , క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో ఏలాంటి క్రీడా ఈవెంట్ నిర్వహించినా ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లా రెడ్డి, రేస్ టెక్నికల్ డైరెక్టర్ పినాకి బైసాక్, అథ్లెట్స్ కమిషన్ ఆఫ్ సి.ఎఫ్. ఐ ు పాల్గొన్నారు



# ఆదివాసి కొండరెడ్ల గిరిజన కుటుంబాల్లో వెలుగు నింపేలా ఐటీడీఏ ద్వారా ప్రణాళిక సిద్ధం చేయాలి- “మంత్రి తుమ్మల..

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి జిల్లా బ్యూరో:**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్లలో గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పీవో అన్ని శాఖల అధికారులతో నెలవారి మాస్టర్ ప్లాన్ తయారుచేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టి పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నాడు దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలతో పాటు ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని, చేతివృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో చేయూత అందించాలని, కొండరెడ్ల గిరిజన కుటుంబాల అభివృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ద్వారా ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు అన్నారు. ముఖ్యంగా ఈ గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణం, అంగనవాడి భవనము, పాఠశాల భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయులు చూడాలని, ఐదవ తరగతి కంటే పై చదువులు చదివే పిల్లలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూముల వివరాలు, చిన్న పిల్లలకు హెల్త్ కార్డులు, జీవిత బీమా సౌకర్యం అలాగే మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ప్రతి రైతు పంట పొలాలలో ఉన్న జామాయిల్ చెట్లను తీయించివేసి పామాయిల్ చెట్ల మొక్కలను వేయించి అంతర్ పంటలుగా కూరగాయలు కానీ ఇతర పంటలు వేసుకొని జీవనోపాధి పెంపొందించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు కోరిన విధంగా ఏప్రిల్ వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అలాగే సబ్ సెంటర్ నిర్మాణం గ్రామపంచాయతీ భవనం పామాయిల్ మొక్కల పెంచుకునే కుటుంబాలకు బోరు సోలార్ తో కరెంటు సౌకర్యం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు రాని కుటుంబాలకు త్వరలో అందరికీ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. కొండరెడ్ల గ్రామాలకు క్యాజ్ వేలు, చెప్తాల నిర్మాణం, రోడ్డు సౌకర్యం కొరకు దాదాపు 30 కోట్ల రూపాయలు కేటాయించామని ఏప్రిల్ మాసానికి పనులు ప్రారంభించాలని అన్నారు. అలాగే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని ప్రతి సభ్యుడు సంవత్సరానికి ?1000 చెల్లిస్తే ఐదు రకాల ప్రమాదాల వలన 15 లక్షల రూపాయలు బీమా వస్తుందని సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని అన్నారు. నాగరిక సమాజంలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో అదే రీతిలో ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రాధాన్యమని ఆయన అన్నారు. జారే ఆదినారాయణ అశ్వరావుపేట శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలంలోనే కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి అన్ని కొండరెడ్ల గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ముఖ్యంగా గ్రామాలకు రోడ్లు కరెంటు నీరు వ్యవసాయానికి సంబంధించిన అన్ని వనరులు సమకూర్చామని, 237 కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు వందశాతం ఇల్లు అందించామని, అశ్వరావుపేట నియోజకవర్గానికి 11 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యంగా పూసుకుంట గ్రామంలో 21 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేసి అందించామని, గోగులపూడి, తిరుమలకుంట, గాండ్లగూడెం, కట్టుకూరు ఏప్రిల్ నాటికి మిగతా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి కుటుంబం అంది వచ్చిన వనరులను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో ముందుండాలని అన్నారు. జితేష్ వి పాటిల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల కుటుంబాలు ఏ సమస్య వచ్చిన వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని, ఏ సమస్య ఉన్న ముందుగా గ్రామ సర్పంచికి తెలియజేయాలని అలాగే వివిధ శాఖల అధికారులు ముఖ్యంగా తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ కొండరెడ్ల కుటుంబాల ఇంటింటికి తిరిగి వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలని అన్నారు. కొండరెడ్ల రైతుల భూముల వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి ప్రతి గ్రామపంచాయతీలో ప్రదర్శించాలని, వ్యవసాయ అధికారులు రైతులు వారి పంట పొలాలలో వేసే పంటలను పరిశీలించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు వ్యవసాయం మీదే కాక హార్టికల్చర్, సెరికల్చర్ హారముల పై దృష్టి సారించాలని, రైతులు సొసైటీ ఏర్పాటు చేసుకుంటే 90% సబ్సిడీతో పట్టు పురుగుల పెంపకం, కోళ్ల ఫారాలు, మేకల పెంపకం వంటి చిన్న పరిశ్రమలు పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చు అని అన్నారు. పట్టుపురుగుల పెంకపం కొరకు మలబరి తోటలు పెంచుకుంటే నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని, అలాగే కౌజు పిట్టల పెంపకం వంటి ఫారాలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చని కానీ రైతులు కొద్దిగా కష్టపడితే ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.బి. రాహుల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దట్టమైన అటవీ ప్రాంతంలో జీవించే కొండ రెడ్ల కుటుంబాల రాబోయే తరానికి విద్య వైద్యం మౌలిక వసతుల కల్పనకు ఐటిడిఏ ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా పూసుకుంట గ్రామానికి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈ గ్రామస్తులు కోరిన విధంగా గతంలో టెంట్ హౌస్, వ్యవసాయానికి సంబంధించిన రైతులకు ఐదుగురికి కరెంటు మోటార్లు, అందించామని ఇంకా 12 మంది రైతులకు అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, అలాగే పవర్ టిల్లర్స్, సోలార్ లైట్లు, రెండు డ్రిప్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన మిషన్లు అందించామని, యువకులకు నైపుణ్యాలు పెంపొందించు కొనుటకు వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణలు అందించి వారి జీవనోపాధికి కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం 18 మంది కొండ రెడ్ల గిరిజన రైతులకు 75 ఎకరాలలో పామాయిల్ మొక్కలు పెంచుకోవడానికి ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్లో పామాయిల్ మొక్కలు నాటి, ఊట్ల రాజారెడ్డి పొలంలోని డ్రిప్ ఇరిగేషన్ మోటారు ప్రారంభించారు. ఒక కోటి 5 లక్షల రూపాయల విలువగల జన్మన్ పథకం కింద శాంక్షన్ అయిన ఇండ్లకు సంబంధించిన అర్హత పత్రాలు 18 మంది కొండ రేడ్ల గిరిజనులకు అందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఊట్ల మాధవరెడ్డి, సత్తెమ్మ, ముత్తారెడ్డి లకు ఒక లక్ష 80 వేల 440 రూపాయల విలువగల కరెంటు మోటార్లు, యాట్ల నాగిరెడ్డి ఉమ్మల రాజిరెడ్డి 24 వేల రూపాయల విలువగల తైవాన్ స్ప్రే మిషన్లు, యాట్ల శ్రీదేవి 50 వేల రూపాయల విలువగల రెండు ఫ్లోర్ మిల్స్ మిషన్లను మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలు మంత్రివర్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, హౌసింగ్ పి డి. రవీంద్రనాథ్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, టీజీ ఆయిల్ ప్యాడ్ రాధాకృష్ణ, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, ఎంపీఓ రామారావు, ఇన్చార్జి తాసిల్దార్ వాణి, హౌసింగ్ ఏఈ రాము, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, పూసుకుంట సర్పంచ్ ఊట్ల రాజిరెడ్డి మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో సీనియర్ సిటిజన్ కోసం కమీషన్ ఏర్పాటు చేయాలి:

**తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రంగారెడ్డి జీల్లా అధ్యక్షుడు చీమర్ల క్రిష్ణారెడ్డి:**

**హైదరాబాద్: డిసెంబర్ 27,( అక్షర కలం న్యూస్): రాష్ట్రంలోని**

అన్నీ సినీయర్ సిటీజన్స్ అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ ను ఏర్పాటుచేయాలని తెలంగాణ ఆల్ సినియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు చీమర్ల క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇటివలే ఆ సంస్థకు చెందిన నాయకత్వ బృందం రాష్ట్ర కాంగ్రేస్ టీపిసిసి ప్రచార కమిటి చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా ఆ సంస్థ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్,మరియు డైరిని మధుయాష్కీ చేత ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా చీమర్ల క్రిష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ,వయస్సు మల్లీన సీనియర్ సిటిజన్ అవసరాల నిమిత్తం గ్రామ స్థాయి నుండి మండల, జిల్లా, మరియు పట్టణ ప్రాతాలలో స్థలాలను కేటాయించి సముదాయాలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం చోరవ తీసుకునేలా క్రృషి చేయాలని మధుయాష్కి ని కోరినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కెరళ రాష్ట్రంలో సినియర్ సిటీజన్స్ కోసం కమీషన్ ఏర్పాటుచేసి సముదాయాల సౌకర్యాలు కల్పించారన్నారు. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్రృష్టికి తీసుకొచ్చి సినియర్ సిటీజన్లకు సౌకర్యాలు కల్పిస్తామని భరోస ఇచ్చారు మధుయాష్కీ. ఈ కార్యక్రమంలో చీమర్ల క్రిష్ణారెడ్డి తో పాటు ప్రధాన కార్యదర్శి రాంనాథ్ సంగా,కోషాధికారి సత్తయ్య గౌడ్, ఉపాధ్యక్షులు వి.రంగయ్య చౌదరి,రాం ప్రసాద్,డాక్టర్ వి.పాండుగౌడ్, జాయింట్ సెక్రటరీ ఎమ్. అమృత రెడ్డి, టి. మణిపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ కే.క్రిష్ణారెడ్డి, ఎమ్. శివరాం రెడ్డి, ఈసీ మెంబర్స్ స్వతంత్ర రెడ్డి, ఎస్ సుధాకర్ రెడ్డి,డా: డి.వేంకటేశ్వర్లు, ఎల్.ఓబులేష్ యాదవ్, ఎస్. రాం చందర్ రావు, కే.ఆనంద్ రెడ్డి, ఉట్ల బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల నూతన సర్పంచ్ లను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

ఎలిగేడు డిసెంబర్ 27 అక్షర కలం

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పాతకుల అనూష గారు మరియు పెద్దాపూర్– తొగరు శ్రీనివాస్ గారు, గ్రామపంచాయతీ సర్పంచులుగా పదవీ బాధ్యతలు తీసుకున్న అనంతరం ఈ రోజు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ గారితో కలిసి వారి ఇంటికి వెళ్లగా, నూతన సర్పంచులను మర్యాద పూర్వకంగా ఆహ్వానించి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు మరియు రఘువీర్ సింగ్ గారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించిన వివిధ గ్రామాల నాయకులకు, పార్టీ కార్యకర్తలకు, గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా నూతన గ్రామపంచాయతీ పాలక వర్గాలకు ఇంత గొప్ప బాధ్యతలు అందించిన ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని, గ్రామ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పాలకవర్గాలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీ నూతన ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలపై స్పందించిన పసుపుల గ్రామ సర్పంచ్, నర్మదా రవికుమార్ గౌడ్....





(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 27,)

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో పలు వార్డులలో పలు సమస్యలను పసుపుల గ్రామ సర్పంచ్ నర్మదా రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. శనివారం గ్రామంలోని పలు వార్డులలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలు వార్డులలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. పసుపుల గ్రామంలో శనివారం నాడు అదే గ్రామానికి చెందిన మహిళా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులకు భాను ప్రసాద్ గౌడ్,రవి గౌడ్ ల ఆధ్వర్యంలో 3000 రూపాయలను కుటుంబ సభ్యులకు మంట్టి ఖర్చులకు అందజేయడం జరిగింది. గ్రామ సర్పంచ్,ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

# నేడు పెద్దపల్లి జిల్లా స్థాయి ఓపెన్ చదరంగం పోటీలు.

ఎలిగేడు డిసెంబర్ 27 అక్షర కలం.



జిల్లా స్థాయి చదరంగం పోటీలు పెద్దపల్లిలోని క్రీసెంట్ హై స్కూల్ సుభాష్ నగర్ లో జిల్లా చదరంగ సమైక్య మరియు తూముల సుభాష్ రావు ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు తూముల అమృతమ్మ నారాయణ జ్ఞాపకార్థం నేడు పోటీలు నిర్వహించబడునని పెద్దపల్లి జిల్లా చదరంగ సమైక్య అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు 150 రూపాయల ఎంట్రీ ఫీజు చెస్ బోర్డులు, పావులు వెంట తీసుకురావాలని గెలుపొందిన క్రీడాకారులకు మొదటి 8 స్థానాలకు నగదు బహుమతి ఇవ్వబడుతుందని మరియు అండర్ 9 అండర్ 11 అండర్ 15 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని పాల్గొన్న క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తున్నామని తెలిపారు.


# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు...

## చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి: పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



అక్రమ రవాణా,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు.దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.



# ప్రజా హృదయ విజేత నూకల..





- సంస్కరణల అద్దం రామచంద్రారెడ్డి
- ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా గౌరవించుకుంటాం
- నూకల విగ్రహావిష్కరణ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి:

మహబూబాబాద్: రాజకీయాల్లో విలువలకు నిలువుటద్దంగా, నిరుపేదల ఆశాజ్యోతిగా వెలిగిన మహోన్నత నాయకుడు స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూకల రామచంద్రారెడ్డి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పేదల పక్షపాతి నూకల వారు భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, తన జీవితాంతం సామాన్యుల కోసమే తపించారని పొంగులేటి కొనియాడారు. ముఖ్యంగా రెవెన్యూ మంత్రిగా ఆయన చేసిన భూ సంస్కరణలు విప్లవాత్మకమైనవని, నేటి తరానికి ఆయనొక దిక్సూచి అని అన్నారు. గిరిజన, లంబాడీ సోదరులను ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చిరస్థాయిగా ఆయన జ్ఞాపకాలు గత పాలకులు రామచంద్రారెడ్డి గారి విగ్రహ పనులను అసంపూర్తిగా వదిలేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధ్యతగా పూర్తి చేసిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఒక ప్రధాన నీటి కాల్వకు లేదా మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బలరామ్ నాయక్, రఘురామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, పలువురు ఎమ్మెల్యేలు, నూకల కుటుంబ సభ్యులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాంజా దారాలను అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 :



ప్రమాదాలకు గురి చేస్తున్న మాంజాదారాల అమ్మడం నిషేధించడం జరిగిందని, జిల్లాలో మాంజాదారాలను అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని శనివారం జిల్లా కలెక్టర్ హైమావతి ఒక ప్రకటనలో హెచ్చరించారు. గాలిపటాలను ఎగురవేయడానికి సాధారణ దారాలకు బదులుగా మాంజా దారాలు ఉపయోగించడం మూలంగా మంజా దారాలు తగిలి తరచుగా వివిధ ప్రాంతాలలో వాహనదారులు, పశువులు, పక్షులు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని ఇలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా వ్యాపారులు జిల్లావ్యాప్తంగా ఎక్కడ కూడా మాంజా దారాలను విక్రయించరాదని అన్నారు. ఆదేశాలను పాటించకుండా మంజాదా రాలను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు జిల్లా వ్యాప్తంగా మాంజా దారాలు అమ్మకుండా నిఘా పెట్టాలని సూచించారు.

# డెస్క్ జర్నలిస్టుల సమస్య పరిష్కరిస్తాం..

## డీజేఎఫ్ టీ నేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ

## టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతృత్వంలో వినతి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

డెస్క్ జర్నలిస్టులకూ గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) ఖమ్మం జిల్లా అడ్ హక్ కమిటీ సభ్యులు,



టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సంయుక్తంగా శనివారం మహబూబాబాద్ లో మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలను డీజేఎఫ్ టీ నేతలతో కలిసి టీడబ్ల్యూజేఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు సాగర్ దువ్వా, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నాగేందర్ రెడ్డి వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్ టీ) అడహక్ కమిటీ కన్వీనర్ కాంకూరి వెంకటేశ్వరరావు, కో- కన్వీనర్లు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, వంశీ, శాబాద్ కరుణాకర్ రెడ్డి, నాయకులు వెంకటప్పయ్య, వీరభద్రాచారి, బాలకృష్ణ, అశోక్, కరుణాకర్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు యాస లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

# చింతా సునీల్ పార్థీవ దేహనికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘన నివాళి.



ఇల్లందు / అక్షర కలం.

బయ్యారం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ చింత రమణమ్మ కుమారుడు చింత సునీల్ శనివారం మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వారి స్వగృహానికి వెళ్లి చింత సునీల్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని ఎమ్మెల్యే కోరం కనకయ్య భరోసానిచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. శాసన సభ్యులు కోరం కనకయ్య వెంట ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, బయ్యారం సొసైటి మాజీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి,కొత్తపేట గంధంపల్లి సర్పంచ్ భుక్యా ప్రవీణ్ నాయక్,కస్తూరి నగరం సర్పంచ్ భుక్యా రవి, అల్లిగూడెం సర్పంచ్ చింతా ప్రసాద్,మాజీ సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,నాయకులు చెరుకుమల్ల నాగేశ్వరావు,మాజీ సర్పంచ్ కారం భాస్కర్ తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీయూడబ్ల్యూజే, (టీజేఎఫ్) జర్నలిస్ట్ బృందం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



252 జీవోను సవరించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని , టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం రూరల్ మండలం తరుణి హార్ట్ లో కలిసి వినతి పత్రం అందజేసిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం. లిజర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ కార్డులు వేరే అయినప్పటికీ అందరికీ ఒకేలా గుర్తింపు ఉంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు. పెద్ద పేపర్ లు చిన్న పేపర్లు, శాటిలైట్ ఛానల్ ల మధ్య ఏమైనా కార్డు ల జారీలో తేడాలు ఉంటే వాటిని జర్నలిస్టుల అభిప్రాయాల మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టి యు డబ్ల్యూ జె, (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి మాత్రం అందించడం జరిగింది.

# ఘనంగా వంగ రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

అక్షర కలం సిద్దిపేట డిసెంబర్ 27. సిద్ధిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలో జనహృదయ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి, నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు, యువత పాల్గొని వంగ రాజేశ్వర్ రెడ్డికి తమ అభిమానాన్ని చాటారు. వారి సేవాభావాన్ని కొనియాడుతూ, ప్రజలతో కలిసి ఉండే నాయకుడిగా కొనసాగేలా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, అభిమానంతోనే తాను మరింత బాధ్యతతో సేవ చేయగలుగుతున్నానని పేర్కొన్నారు.



# పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిసిపి రామ్ రెడ్డి

పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించి పోలీసులకు పలు సూచనలు.






పెద్దపెల్లి డిసెంబర్ 27 అక్షర కలం

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను డిసిపి రామ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిసిపి రాంరెడ్డి మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్లోని పలు ఫైళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందనిపెద్దపల్లి జిల్లా ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని శాంతిభద్రతలకు విగతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీజే సౌండ్ పెట్టి ఇతరులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని రోడ్ల మీదకు వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణరావు ,రూరల్ ఎస్సై మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో గోడపత్రిక ఆవిష్కరణ






అక్షరకలం నిర్మల్

శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ సాయి బాబా ఆలయ 29వ వార్షికోత్సవ మహెూత్సవం పురస్కరించుకొని ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయం నందు ఈరోజు కరపత్రాలు %డ% గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది సాయి నామస్మరణతో భక్తుల ఆశీస్సులతో సాయి బాబా కృపతోరాబోయే 21-01-2026 న జరగబోయే 29వ వార్షికోత్సవ జాతర మహెూత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నాము.

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ..మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర కలం, సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 :

ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమస్యలు తో సతమతవుతున్న ఉపాధి ఇబ్బంది దృశ్య ఈ పథకాన్ని తీసుకొస్తే ఎన్నికల ఎజెండాలో అర్బన్ ప్రాంతాల్లో ఉపాధి హామీ తీసుకొస్తామని చెప్పి చివరకు ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు.మహాత్మా గాంధీ పేరును అవమానపరిచే విధంగా ఉపాధి హామీ పథకంలో ఆయన పేరును తొలగించి విబిరామ్ జీ పేరును తీసుకొచ్చిందని ఇప్పటికే నెహ్రూ,ఇందిరా గాంధీ మహతా గాంధీల పేర్లు లేకుండా చేయాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ ఫోటోలు పెట్టుకొని ఉపాధి కార్యక్రమాలు చేస్తూ బిల్లుపై నిరసనలు చేయాలని సూచించారు.



# “జర్నలిస్టు కు అన్యాయం చేస్తే సహించేది లేదు”

## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు “ఆకుతోట ఆదినారాయణ”

## ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

## జీవో 252 ను సవరించాలని కలెక్టర్ కు వినతి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 వల్ల రాష్ట్రంలోని పదివేల మంది జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, అటువంటి జీవోను తక్షణమే సవరించాలని



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. నూతన అక్రిడేషన్ లకు సంబంధించి జారీ చేసిన జీవో 252 ను సవరించాలని పాత జీవోను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట టి యు డబ్ల్యూ జె (టి జే ఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అధ్యక్షతన



జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల జారీ చేసిన జీవో ఫలితంగా రాష్ట్రంలో పదివేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందకుండా పోయే ప్రమాదం ఉందని, పాత జీవో వల్ల వేలాదిమంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు సక్రమంగా అందాయ అని, జర్నలిస్టుల మధ్య బేధాభిప్రాయాలు చూపిస్తూ అక్రిడేషన్లకు కోత విధించే విధానం హేయమైన చర్య అని దుయ్యబట్టారు.గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పేపర్లకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేసే వారిని, ప్రస్తుతం జీవో నెం. 252 ద్వారా ఈ సంఖ్యను 12 కరస్పాండెంట్లు, 12 డెస్క్ జర్నలిస్టులు, 3 కెమెరామెన్లకు తగ్గించడం బాధాకరం అన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఈ తరహా పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కోత విధించడం ఆవేదన కలిగిస్తుందన్నారు. అలాగే, ప్రసారాలు జరుగుతున్న ప్రతి జిల్లాలో గతంలో 4 అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, ఇప్పుడు ఒకే జిల్లాలో కేవలం 2 అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని పేర్కొనడం అనేక మంది జర్నలిస్టుల పై ప్రభావం చూపుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంతి రెడ్డి, కె . హరీష్ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, తదితరులు మాట్లాడుతూ..ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ ‘మీడియా కార్డు’ పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంతృప్తికి దారితీస్తోందని,ఇది ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. తక్షణమే 252 జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కు జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, మందటివెంకటరమణ,కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు నేతలు శ్రీధర్ శర్మ, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, పానకాల రావు, జీవన్ రెడ్డి, కరీష అశోక్, తిరుపతిరావు, జై కిసాన్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, సాయి, నరేష్ ,రోజా, మోహన్, కళ్యాణ్, నల్లమోతు శ్రీనివాస్, ఉల్లోజు రమేష్, శేఖర్, రవీందర్, వి5యాదగిరి, హుస్సేన్, శంకర్, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పాశం వెంకటేశ్వర్లు, మహేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో ప్రైవేట్ హాస్పిటల్స్ సేవలు భేష్.!

## రోజు రోజుకు పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య సేవలు

## అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్న పలు ప్రైవేటు ఆసుపత్రులు

## నిత్యం అందుబాటులో వైద్యులు

## కోవిడ్ -19 అనంతరం పెరిగిన ప్రైవేటు ఆసుపత్రులు ప్రాధాన్యత

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

– ఖమ్మం: కోవిడ్– 19 విపత్కర పరిస్థితుల అనంతరం ప్రజల్లో ఆరోగ్యంపై జాగ్రత్తలు, ప్రాధాన్యతలు పెరిగాయి. ప్రభుత్వం కూడా ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక చర్యలు సైతం తీసుకుంటోంది. ప్రజలు సైతం వైద్య చికిత్సల కోసం దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు ఆసుపత్రులు సైతం ప్రజలకు అన్ని రకాల అత్యవసర సేవలు అందించాలని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకోసం నగరంలో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రులు సైతం సిద్ధంగా వున్నాయి. గతంలో ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో దూర తీర ప్రాంతాలు హైదరాబాద్ వెళ్లాల్సి ఉండేది. కానీ ప్రస్తుతం ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో ప్రజలు కోసం అన్ని రకాల అత్యవసర వసతులు ఖమ్మం నగరంలోనే ప్రైవేటు ఆసుపత్రులు ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలు కాపాడుతున్నారు. ప్రజలు అనారోగ్యబారిన పడిన వారికి, అత్యవసర వైద్య చికిత్స సమయంలో సమయం ఎంతో అవసరం.కాలయాపన జరిగితే ప్రాణాపాయం తప్పదు. అత్యవసర వైద్య చికిత్స కోసం గతంలో ఖమ్మం నుంచి అంబులెన్స్ లో హైదరాబాద్ వెళ్లాల్సి ఉండేది.ఆసమయంలో కాలయాపన జరిగి ఎన్నో ప్రాణాలు



కాపాడలేక పోయిన సందర్భాలు సైతం ఉండేవి. కానీ ప్రస్తుతం ఖమ్మం నగరంలో అలాంటి పరిస్థితి లేదనే చెప్పాలి. ప్రైవేట్ హాస్పిటల్స్ సేవలు భేష్..అనే చెప్పొచ్చు. ఖమ్మం నగరంలో ప్రైవేట్ హాస్పిటల్స్ అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణులు సైతం అందుబాటులో ఉంచి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో వైద్య సేవలు అందిస్తున్నాయి. వైద్య సమస్య ఏదైనా సరే... వెంటనే వైద్యులను సంప్రదిస్తే... చాలు మెరుగైన వైద్యం అందిస్తున్నాయి. మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం బకాయిలు పేరుకుపోవడంతో పలు ప్రైవేటు ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రయత్నిస్తున్నా వైద్య సేవలు అందించలేక పోతున్నారని పేద ప్రజలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా వైద్యో నారాయణో హరి అన్నట్లు ఖమ్మం నగరంలో ప్రైవేట్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, పీడియాడిక్, న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్, గ్యాస్ట్రాలజిస్ట్ ఇలా ఎండీ వైద్యులను ఎంతో మందిని ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులతో వైద్య సేవలు అందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955